ప్రజాపక్షం
జిల్లా అనుబంధం
హన్మకొండ, వరంగల్, జనగాం, మహబూబాబాద్, భూపాలపల్లి, ములుగు
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట
శనివారం | 11 మే , 2024 | పేజీలు : 07

# కాంగ్రెస్ పార్టీని గెలిపిద్దాం

## మంత్రి పొన్నం ప్రభాకర్



**ప్రజాపక్షం/కొహెడ :** కాంగ్రెస్ పార్టీని గెలిపిద్దామని రవాణా శాఖ, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కొహెడ మండల కేంద్రంలో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ చిరు వ్యాపారులతో మాట్లాడుతూ, కార్యకర్తలతో కలిసి రోడ్డు పక్కన టీ తాగుతూ మండలంలో మంచి మెజార్టీ తెచ్చుకోవాలని సూచించారు.అనంతరం వివిధ పార్టీల నుండి మంత్రి పొన్నం ప్రభాకర్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలోకి పలువురు నేతలు చేరారు.

# ఎంపి అభ్యర్థి కడియం కావ్యని భారీ మెజారిటితో గెలిపించాలి



## ఎంఎల్ఎ యశస్వినిరెడ్డి

**ప్రజాపక్షం/పాలకుర్తి :** కాంగ్రెస్‌పార్టి పార్లమెంట్ అభ్యర్థి కడియం కావ్యను భారీ మెజార్టీతో గెలిపిస్తే దేశంలో రాహుల్‌గాంధీ ప్రధాన మంత్రి అవుతారని ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని మల్లంపల్లి, దర్దేపల్లి, పాలకుర్తి గ్రామాలలో పార్లమెంట్ ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన సోనియాగాంధీ రుణం తీర్చుకునే సమయం ఆసన్నమైందని ఈ పార్లమెంటు ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ పార్టీకి ఓట్లేసి గెలిపించాలన్నారు. మే 13న జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో దేశ మనుగడ కోసం, భావితరాల భవిష్యత్తు కోసం కాంగ్రెస్ పార్టీకి ఓటేసి బీజేపి, బీఆర్‌ఎస్ పార్టీలకు తగిన గుణపాఠం చెప్పాలని ప్రజలకు పిలుపునిచ్చారు. బీజేపి పార్టీకి ఓటేస్తే మన భవిష్యత్తుకు మనమే గోతి తీసుకున్న వాళ్లమవుతామన్నారు. బీజేపి కేంద్రంలో అధికారంలోకి వస్తే రిజర్వేషన్లను రద్దు చేసి, రాజ్యాంగాన్ని మారుస్తారని, ఓటు హక్కును రద్దు చేస్తారన్నారు. దేశ భవిష్యత్ కోసం రాహుల్‌గాంధీని ప్రధాని చేయడమే లక్ష్యంగా ప్రతి కార్యకర్త పని చేయాలని పిలుపునిచ్చారు. గతంలో రాష్ట్రంలో బీఆర్‌ఎస్‌ను ఓడించినట్లే బీజేపిని కూడా చిత్తుగా ఓడించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, మండల పార్టి అధ్యక్షుడు గిరగాని కుమారస్వామి, ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు జలగం కుమార్, ఎంపీటీసీలు కమ్మగాని పుష్పలీల, మంద వీరలక్ష్మి , ఆయా గ్రామ పార్టీ అధ్యక్షులు కమ్మగాని నాగయ్య, వెంకన్న, దండయ్య, రవి, నాయకులు తిరుపతిరెడ్డి, గంగు కృష్ణమూర్తి, రాఘవరావు, భాస్కర్, మల్లారెడ్డి, వెంకటేష్, హరీష్, కృష్ణమూర్తి, రవీందర్‌రావు, తదితరులు పాల్గొన్నారు.

# బిజెపికి ఓటేస్తే రాజ్యాంగాన్ని మారుస్తుంది

## ఎంఎల్ఎ కడియం శ్రీహరి



**ప్రజాపక్షం/జఫర్గడ్ :** పార్లమెంటు ఎన్నికల్లో బీజేపి, బీఆర్‌ఎస్ పార్టీలకు గట్టి బుద్ధి చెప్పాలని స్టేషన్‌ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. శుక్రవారం మండలంలోని ఉప్పుగల్లు, జఫర్గడ్ గ్రామాలలో కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి కడియం కావ్యకు ఓటేసి గెలిపించాలని ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ కేంద్రంలో బీజేపి అధికారం చేపడితే డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రూపొందించి అందించిన రాజ్యాంగాన్ని మార్చాలని చూస్తున్నారని ఎట్టి పరిస్థితులలో బీజేపికి ఓటేయరాదని కోరారు. పది సంవత్సరాలు అధికారంలో ఉన్న బీజేపి తెలంగాణకు ఒక్క నయాపైస కూడా ఇవ్వలేదన్నారు. 10 సంవత్సరాలు అధికారంలో ఉన్న గత ఎమ్మెల్యే నియోజకవర్గాన్ని ఎలాంటి అభివృద్ధి చేయలేదన్నారు. కేవలం స్వలాభం కోసమే అవినీతి అక్రమాలకు పాల్పడ్డాడని నియోజకవర్గాన్ని నాశనం చేశాడని, దళితబంధులో కమిషన్లు తీసుకున్నాడన్నారు. ఇప్పటికైనా ప్రజలు నిజాన్ని గ్రహించి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టి నాయకులు మంచాల ఎల్లయ్య, బిక్షపతి, బ్రహ్మారెడ్డి, మోహన్‌రావు, రాజేష్ నాయక్, మండల అధ్యక్షులు ఐలయ్య, సీపీఐ నాయకులు రమేష్ పాల్గోన్నారు.



# బిజెపి మళ్లీ వస్తే ప్రజాస్వామ్యానికి ముప్పు

## సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యుడు చాడ వెంకట్‌రెడ్డి

**ప్రజాపక్షం/భీమదేవరపల్లి :** బిజెపి పార్టీ మళ్లీ కేంద్రంలో అధికారంలోకి వస్తే ప్రజాస్వామ్యం ఉండదని, దేశంలో బిజెపిని ఓడించాల్సిన పరిస్థితులు ఉన్నాయని సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యుడు చాడ వెంకట్‌రెడ్డి అన్నారు. శుక్రవారం హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ములుకనూరులో కాంగ్రెస్ పార్టీ తరుపున కరీంనగర్ ఎంపిగా పోటీ చేస్తున్న ఇండియా కూటమి అభ్యర్థి వెలిచాల రాజేందర్ రావు గెలుపుకోసం ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా చాడ వెంకట్ రెడ్డి మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం కులగణన చేయకుండా నిరాకరిస్తుందని, కులగణన చేస్తే ఎస్‌సి ఎస్‌టి బిసి వర్గాలకు రిజర్వేషన్ల శాతం పెరుగుతుందని అది బిజెపి నచ్చక కులగణన చేపట్టడం లేదన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ మతాల మధ్య చిచ్చుపెట్టే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. పెట్రోల్, డీజిల్, సిలిండర్ ధరలు పెంచి సామాన్యుల నడ్డి విరిచిన బిజెపి ప్రభుత్వాన్ని గద్దె దించాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం కేంద్రంలో ఉన్నప్పుడు నిత్యవసర వస్తువుల ధరల తక్కువగా ఉండేవని గుర్తుచేసారు. ఉపాధి హామీ కూలీలకు డబ్బులు పెంచకుండా, కనీసం బడ్జెట్‌లో కేటాయింపులు కూడా చేయలేదని మండిపడ్డారు. కార్పోరేట్ శక్తులకు బిజెపి ప్రభుత్వం కొమ్ముకాస్తుందని, దేశ సంపదను 12వేల కోట్లు కార్పోరేట్ సంస్థలకు కట్టబెట్టిందని ఆరోపించారు. బిజెపి ప్రభుత్వం మళ్లీ వస్తే దేశంలో నియంతృత్వ పాలన మొదలవుతుందని, తద్వారా రాజ్యాంగం ప్రమాదంలో పడే అవకాశాలు ఉన్నాయని అన్నారు. దేశంలో ప్రజా పాలన కోసం ఇండియా కూటమి వైపు ప్రజలు చూస్తున్నారన్నారు. కరీంనగర్ పార్లమెంటు కూటమి తరుపున కాంగ్రెస్ అభ్యర్థి వెలిచాల రాజేందర్ రావు పోటీ చేస్తున్నారని అన్నారు. రాజేందర్ రావు చేతి గుర్తుపై ఓటువేసి గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ జిల్లా సిపిఐ కార్యదర్శి, పార్లమెంటరీ కన్వీనర్ మర్రి వెంకటస్వామి, సిపిఐ హనుకొండ జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి, సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు ఆదరి శ్రీనివాస్, మంచాల రమాదేవి, కాంగ్రెస్ నాయకులు చిట్టెంపల్లి అయిలయ్య, చిదురాల స్వరూప, ఆదరి రవీందర్, కొంరయ్య, రాంచంద్రం పాల్గొన్నారు.

# హామీలు విస్మరించిన కాంగ్రెస్‌ను ఓడించండి

## జనగామ ఎంఎల్ఎ పల్లా రాజేశ్వర్‌రెడ్డి



**ప్రజాపక్షం/జనగామ ప్రతినిధి :** ఎన్నికల్లో ఇచ్చిన హామీలను విస్మరించిన కాంగ్రెస్‌ను ఈ నెల 13న జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో ఓడించాలని జనగామ ఎంఎల్ఎ పల్లా రాజేశ్వర్ రెడ్డి పిలుపునిచ్చారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం ఆర్అండ్‌బి అతిధి గృహం నుండి జనగామ చౌరస్తా వరకు ర్యాలీ నిర్వయించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ చౌరస్తాలో జరిగిన కార్నర్ మీటింగ్‌లో ఆయన మాట్లాడుతూ గడిచిన అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ అమలు కానీ హామీలు ఇచ్చిందన్నారు. ఇప్పటి ఏ ఒక్కటి అమలు కాలేదని, రైతు బంధు 15వేలు రాకపోగా రుణమాఫీ జరగలేదన్నారు. మహిళలకు 2500 రూపాయలు ఇస్తామన్న రేవంత్‌రెడ్డి ఇక్కరికి ఇవ్వలేదన్నారు. ఉచిత విధ్యుత్ కూడా సక్రమంగా అమలు కావడం లేదన్నారు. విద్యుత్ కోతలతో రైతుల పంటలు ఎండిపోయాయని, కాంగ్రెస్ వచ్చిందంటేనే విద్యుత్ కోతలు ఉంటాయని రైతులు ఊరూరా చెబుతున్నారన్నారు. అందుకే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్‌ను ఓడించి బిఆర్‌ఎస్ అభ్యర్థి క్యామ మల్లేశంకు ఓటు వేయాలన్నారు. గత ఐదు మాసాల క్రితం తాను జనగామకు వస్తే ప్రజలందకు ఆశీర్వదించి గెలిపించారన్నారు. ప్రజలు తిరస్కరించిన వ్యక్తి దొంగ ఓట్లతో గెలిచానని చెప్పడం సిగ్గు చేటన్నారు. ఎక్కడైనా దొంగ ఓట్లు వేస్తే నిరూపించాలన్నారు. తాను హామి ఇచ్చినట్లే ఇక్కడే ఉంటున్నాని, వైద్యం అందని వారికి తన నీలిమా మాస్పటల్‌లో వైద్యం అందిస్తున్నారన్నారు. ఇప్పటికే ఆరు వేల 500 మందికి వైద్య సేవలు అందించినట్లు వివరించారు. అధికారంలో లేకపోయినా వచ్చే నాలుగున్నరేంటు జనగామ అభివృద్ధి కోసం కొట్లాడతానన్నారు. గతంలో తాను తెచ్చిన జీవో ప్రకారమే జనగామకు 25 కోట్లు వచ్చాయన్నారు. వీటిని ప్రజలు గమనించి ఓటు వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్ పర్సన్ పోకల జమున, వైస్ ఛైర్మన్ రాంప్రసాద్, పట్టణ అధ్యక్షులు తాళ్ల సురేష్ రెడ్డి, పసుల ఎబెల్, కర్రె కృష్ణ, బండ పద్మ, యాదగిరిరెడ్డి, కందుకూరి ప్రభాకర్ పాల్గొన్నారు.

### క్యామ రాకపోవడం నిరాశ

జనగామలో జరిగే ప్రచార కార్యక్రమానికి భువనగిరి బిఆర్‌ఎస్ అభ్యర్థి క్యామ మల్లేశం వస్తారని ప్రచారం చేశారు. చివరకు ఆయన రాలేదు. రాజేశ్వర్‌రెడ్డి మాత్రమే పాల్గొని మాట్లాడారు.

## కాంగ్రెస్ జనగామ ఎలక్షన్ ఎజెంట్‌గా కొమ్మూరి ప్రశాంత్‌రెడ్డి



**ప్రజాపక్షం/జనగామ ప్రతినిధి :** కాంగ్రెస్ పార్టీ భువనగిరి పార్లమెంట్ పరిధిలో అసెంబ్లీ నియోజకవర్గాల వారిగా ఎలక్షన్ ఎజెంట్లను నియమించింది. జనగామ నుండి కాంగ్రెస్ యువ నాయకులు కొమ్మూరి ప్రశాంత్‌రెడ్డి నియమితులయ్యారు. ఇబ్రహీంపట్నానికి లక్కరాజు ప్రశాంత్‌కుమార్, మునుగోడుకు పబ్బు రాజుగౌడ్, భువనగిరికి కుంభం విజయసాగర్ రెడ్డి, నకరేకల్‌కు చామల శ్రీనివాస్, తుంగతుర్తికి మందుల సూర్య కిరణ్, ఆలేరుకు ఈసారపు యాదగిరిగౌడ్‌లను నియమించగా జనగామకు యువ కాంగ్రెస్ నాయకులు కమ్మూరి ప్రశాంత్‌రెడ్డిని నియమించారు. ప్రశాంత్‌రెడ్డి నియోజకవర్గంలోని అన్ని పోలింగ్ భూతులను పరిశీలించవచ్చు. ఈ సందర్భంగా పోలింగ్ సందర్భంగా అనుసరించాల్సిన వ్యూహంపై ప్రశాంత్‌రెడ్డి కసరత్తు చేస్తున్నారు.

## కడియం కావ్య గెలుపు కోసం ఇంటింటి ప్రచారం



**ప్రజాపక్షం/హన్మకొండ టౌన్ :** వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలోని 54వ డివిజన్ అపూర్వ కాలనీ, పోతర్ల వారి వీధీ, ఎల్‌వీఆర్ కాలనీలో వరంగల్ పార్లమెంట్ అభ్యర్థి కడియం కావ్యను గెలిపించాలని 54వ డివిజన్ కార్పోరేటర్ గుంటి రజిత శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఇంటింటికి ప్రచారం నిర్వహించారు.అపూర్వ కాలనీ నుండి హనుమాన్ నగర్ జంక్షన్ వరకు వాడవాడలా ప్రచరం చేసి కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీలను ప్రజలకు తెలియజేస్తూ పార్లమెంట్ అభ్యర్థి కడియం కావ్యను భారీ మెజారిటితో గెలిపించాలని అభ్యర్థించారు.. ఈ కార్యక్రమంలో 54వ డివిజన్ కార్పోరేటర్ గుంటి రజిత శ్రీనివాస్‌తో పాటు కాంగ్రెస్ నాయకులు తీగల సుధాకర్ రావు, కొలిపాక రాజేష్, గన్నోజు రమ,కంచర్ల ప్రభాకర్, రామక్రిష్ణ, రాఘవ రెడ్డి పాల్గొన్నారు.

## ఉధృతంగా పార్టీల ప్రచారం

**ప్రజాపక్షం/నెక్కొండ :** ఎన్నికలకు మూడు రోజుల సమయం ఉండడంతో ఉధృతంగా భారతీయ జనతా పార్టీ, కాంగ్రెస్, భారత రాష్ట్ర సమితి శ్రేణులు ఉదయం నుండి సాయంత్రం వరకు వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రంలో విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ప్రతి ఓటర్‌ను అన్ని పార్టీల శ్రేణులు కలవడం విశేషం తమ పార్టీ అభ్యర్థికి ఓట్లు వేయాలంటూ గెలుపు మాదే అంటూ ధీమాలు వ్యక్తం చేస్తున్న ఆయా పార్టీల శ్రేణులు ఇప్పటికే అన్ని పార్టీల ముఖ్య నేతలు పంపకాల కోసం అన్ని వ్యూహాలు సిద్ధం చేసుకుని ఉన్నారు. శుక్రవారం ఎన్నికల కార్యాలయాలలో ఎవరు కనిపించక పోవడం కనిపించింది. ఇక ప్రచారం సమాప్తం ఓటర్ ప్రసన్నం కోసం వేరే మార్గాలలో పార్టీలన్ని యమ బిజి బిజిగా ఉన్నాయి.

## బలరాం నాయక్ గెలుపులో మేము భాగస్వాములమవుతాం



**ప్రజాపక్షం/ఏటూరు నాగారం :** ఏటూరు నాగారం మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ వికలాంగుల విభాగం ములుగు జిల్లా కమిటీ ముఖ్య సమావేశం నిర్వహించడం జరిగినది. ఈ సమావేశానికి మహిళా విభాగం అధ్యక్షురాలు అప్పన నరేంద్ర అధ్యక్షత వహించగా జిల్లా అధ్యక్షుడు పూజారి మాణిక్యం మాట్లాడుతూ ములుగు జిల్లా అభివృద్ధి చెందాలంటే సీతక్కకు కుడి భుజంగా బలరాం నాయక్ ని గెలిపించుకోవాల్సిన అవసరం ఉందని బలరామ్ నాయక్ గెలిచినట్లేతే ములుగు జిల్లా కు ఎంపీ నిధులు ఎక్కువగా రావడానికి ఆస్కారం ఉంటుందని అన్నారు. మహిళా విభాగం అధ్యక్షురాలు అప్పన నరేంద్ర మాట్లాడుతూ, మంత్రి సీతక్క మహిళ దివ్యాంగుల పట్ల ప్రత్యేక చొరవ చూపుతారని వారి స్వయం ఉపాధి శిక్షణా కేంద్రాలను ఏర్పాటు చేసి ఆర్థిక స్వాలంబనను ప్రోత్సహిస్తారని అన్నారు. ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ వికలాంగుల విభాగం అధికార కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి అయిన పోరిక బలరాం నాయక్ కి మద్దతుగా ఉంటుందని వారి గెలుపులో మనం కూడా భాగస్వాములం కావలసిన అవసరం ఉన్నదని మే 13న ప్రతి ఒక్కరు ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ వికలాంగుల విభాగం ములుగు జిల్లా ఉపాధ్యక్షురాలు పొన్నం కల్పన, ప్రధాన కార్యదర్శి సారిక శ్రీలత, సోషల్ మీడియా కోఆర్డినేటర్ పొన్నం సంతోష్ గౌడ్, కమిటీ సభ్యులు గీత,భాస్కర్, రాజు, యూత్ కాంగ్రెస్ ఏటూరునాగారం మండల అధ్యక్షులు గద్దల నవీన్, టౌన్ వర్కింగ్ ప్రెసిడెంట్ సారి కొప్పుల శ్రీను, టౌన్ యూత్ అధ్యక్షులు బండారి లక్కి, యూత్ నాయకులు పాల్గొన్నారు.

## బలరాం నాయక్ గెలుపు కొరకు ప్రచారం



**ప్రజాపక్షం/మంగపేట :** మలుగు జిల్లా మంగపేట మండలం తిమ్మంపేట గ్రామంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షకార్యదర్శిలు చిన్న పెల్లి రాంబాబు, బోడ బొర్రయ్య ఆధ్వర్యంలో గ్రామం లో ఇంటింటి ప్రచార నిర్వహించడం జరిగింది. మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఆక రాధాకృష్ణ, మండల ఇంచార్జి పూజారి సురేంద్రబాబు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా ప్రచారంలో పాల్గొని ఇంటింటికి తిరుగుతూ ప్రచారం చేయడం జరిగింది. గ్రామస్తులతో వారు మాట్లాడుతూ మహబూబాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పోరిక బలరాం నాయక్ ని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని గతంలో అసెంబ్లీ ఎన్నికల్లో సీతక్కను గెలిపిస్తే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి సీతక్క ను మంత్రి పదవి ఇచ్చినట్టు బలరాం నాయక్ గెలిస్తే కేంద్రంలో మంత్రి పదవి వస్తుంది. రాష్టంలో కేంద్రంలో అధికారం ఉంటే అనేక పలు అభివృద్ధి పనులు జరుగుతాయి. ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి దీకొండ కాంతారావు, జిల్లా బీసీ సెల్ ఉపాధ్యక్షులు ఆక వెంకట్రావు, మండల మహిళా అధ్యక్షురాలు శానం నిర్మల సత్యం, గ్రామ కిసాన్ సెల్ అధ్యక్షులు ఆక సతీష్, మండల నాయకులు చిన్న పెల్లి స్వామి పుల్లూరి తిరుపతి, బసరికాని నాగార్జున, బోడ జయరాజ్, దుర్గం శివప్రసాద్, మైప లాలయ్య, దుర్గం బిక్షపతి, ముంద్రాతి, సాంబయ్య, గోనె నాగేష్, తిరుపతి, దుర్గం శివప్రసాద్, దుర్గం బిక్షపతి, వేణు, సందీప్, నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీని వీడి కాంగ్రెస్ పార్టీలో చేరికలు



**ప్రజాపక్షం/ఏటూరు నాగారం :** పంచాయతీ రాజ్ గ్రామీణాభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ మాత్యులు ధనసరి సీతక్క ఆదేశాలమేరకు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఇర్సవడ్ల వెంకన్న, జిల్లా మైనారిటీ సెల్ అధ్యక్షులు ఎండీ అయూబ్ ఖాన్ సూచనలమేరకు ఏటూరునాగారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిటమట రఘు ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ సమక్షంలో ఏటూరునాగారం మండల కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలో భారీ చేరికలు, కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ పటేల్ చేరికల పేర్లు కొప్పుల అనిత, శ్రీనివాస్, ఎస్‌డి సర్దార్ పాషా, సపియా, చొలం వికాస్ కృష్ణ రావు, మహేందర్, రోహిర్ మాజీ ఎంపీటీసీ బెడిక రమేష్, గట్టు కృష్ణరావు, దుర్గం సమ్మయ్య, పగిడి అంకయ్య, జాడి మల్లయ్య, కవిరి సమ్మయ్య, పూనమ్ నిర్మల, కంకణాలు సరస్వతి, అటికె పరమేశ్వపరి, తొట్టెం సమ్మయ్య తదితరులు చేరినారు. ఈ కార్యక్రమంలో జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షుడు పార్లమెంటరీ మండల ఇంఛార్జి ఎండీ అయుబ్ ఖాన్, జిల్లా ఉపాధ్యక్షులు ఎండీ ఖలీల్ ఖాన్, మైనార్టీ మండల నాయకులు ఎండీ తాజ్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ డొంగిరి మధు, మండల కిసాన్ సెల్ అధ్యక్షుడు సోదారి రామయ్య, కావిరి మొండయ్య, నరసింహులు, నర్సింహులు పాల్గొన్నారు.

## దేవాదుల మోటర్ వైర్ దొంగల అరెస్ట్



**ప్రజాపక్షం/మంగపేట :** ములుగు జిల్లా ఏటూరునాగారం దేవాదుల ఎత్తిపోతల పంపు హౌస్ గంగారాం సబ్ స్టేషన్ నందు మే నెల 3న కొందరు దొంగలు పంపు హౌస్ లోకి ప్రవేశించి అక్కడ ఉన్నా సిబ్బందిని కత్తి తో బెదిరించి మోటర్ కాపర్ వైర్ ను ఎత్తికెళ్లారు. పక్కా సమాచారంతో ఏటూరునాగారం మండలం పప్కాపురం క్రాస్ రోడ్డు వద్దా సిఐ మండల రాజు తన సిబ్బందితో వాహనాలు తనిఖీ చేస్తుండగా రెండు ద్విచక్ర వాహనాలు కమలాపురం నుండి నాగారం వైపు వస్తుండగా అపి తనిఖీ చేయగా ఒక్కరి వద్ద కత్తి లభించింది. అనుమానంతో వారిని విచారించగా ఈ నెల 3న దేవాదుల వద్ద ప్రాజెక్టు లో మోటర్ వైర్ దొంగిలించి మంగపేట మండలం బోర్ నర్సాపూర్ గ్రామానికి చెందిన ఇనుప సామాను కొనే వ్యాపారి దండుగుల లక్ష్మయ్యకు 51కేజీల వైర్ ను కేజీ కి 500 చొప్పున అమ్ముకొని మా స్నేహితుడు అయినా నిమ్మల వినయ్ కుమార్ పుట్టినరోజు వేడుకలు జరుపుకొని జల్సా చేసి వస్తున్నామని ఒప్పుకున్నారు. నిందుతుల పేర్లు నిమ్మల వినయ్ కుమార్ ఎస్ కే పాషా, పండీ మాధవరావు, పోలుగుపల్లి సాయికిషోర్, బాయిల్ల శశి, దండుగుల లక్ష్మయ్య, అరెస్ట్ ను చేసి రిమాండ్ కు తరలించడం జరిగిందని సిఐ మండల రాజు ఒక ప్రకటనలో తెలిపారు. దేవాదుల పంపు హౌస్ మోటర్ వైర్ చోరికి పాల్పడ్డ నేరస్తులను చాకచక్యంగా పట్టుకున్న ములుగు సిసిఐ సిఐ శ్రీనివాస్, ఏటూరునాగారం సిఐ రాజు, ఎస్ఐ వారి సిబ్బంది కృషి అభినందనీయమని ఎఎస్పి మహేష్ గితే అన్నారు.

## అమ్మా కాంగ్రెస్‌కే ఒటెయ్యి

### ప్రశాంత్‌రెడ్డి వినూత్న ప్రచారం



**ప్రజాపక్షం/జనగామ ప్రతినిధి :** అమ్మా కాంగ్రెస్‌కు ఓటెయ్యి అంటు కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు కొమ్మూరి ప్రశాంత్ వినూత్న ప్రచారం చేస్తున్నారు. ప్రతి రోజు ఉదయం మండలాలు, సాయంత్రం పట్టణంలో ప్రచారం చేస్తూ హోటళ్లు, కూరగాయాల వ్యాపారులు, తోపుడు బండ్ల వ్యాపారుల వద్దకు వెళ్లి పలుకరిస్తూ కాంగ్రెస్ అభ్యర్థి చామల కిరన్‌కుమార్‌రెడ్డికి ఓటు వేయాలని కోరుతున్నారు. గత నెల రోజులుగా పల్లెపల్లెను చుట్టుముట్టడంతో పాటు పట్టణంలోనూ ఇంటింటి తలుపు తడుతున్నారు. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లోనూ తన తండ్రి కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి గెలుపు కోసం ఆహర్నిషలు పనిచేసిన ఆయన క్యాడర్‌ను చక్కదిద్దడంతోనే సరిపోయింది. గ్రూప్ మీటింగ్‌లు, క్యాడర్‌ను ఐక్యం చేయడం, గ్రామ, మండల నాయకుల్ని పనిలో పెట్టడంతో నిమగ్నమయ్యారు. పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా ఏకంగా గ్రామాల్లోకి వెళ్లి ఇంటింటి ప్రచారం నిర్వయించడంతో పాటు అందరిని అప్యాయంగా పలుకరిస్తూ ఓటు ప్రధాన్యతను వివరించడంతో పాటు కాంగ్రెస్‌కే ఎందుకు ఓటు వేయాలనే అంశాన్ని క్లుప్తంగా అర్ధం అయ్యే విధంగా చెబుతున్నారు. ప్రశాంత్ రెడ్డి ప్రచారానికి వెళ్లిన సందర్భంగా ఆయా గ్రామాల్లోని కాంగ్రెస్ క్యాడర్‌లో యువకులు అత్యధికంగా ఉత్సాహంగా పాల్గొంటున్నారు. కాబోయే లీడర్ ప్రశాంతరెడ్డి అంటు నినాదాలు చేయడంతోపాటు కేరింతలు కొడుతూ గతంలో ఎన్నడు లేని విధంగా కాంగ్రెస్‌లో ఊపు తెస్తున్నారు క్యాడర్. ఆయన చేస్తున్న ప్రచారం, వస్తున్న స్పందనతో భవిష్యత్తు లీడర్ ప్రశాంత్‌రెడ్డియే తేటతెల్లం అవుతుంది.

## రేవంత్ రెడ్డి విద్యార్థులను ఆదుకోవాలి



**ప్రజాపక్షం/కమలాపూర్ :** బిటెక్ చదువుకునే విద్యార్థిని, విద్యార్థులు అనారోగ్య, ఇతర సమస్యల వల్ల ఆయా బిటెక్ కళాశాలలో చదివే విద్యార్థులు మిడ్ ఎగ్జామ్స్ రాయక చాలా మంది విద్యార్థులు సేమ్ ఎగ్జామ్స్ లలో ఫెయిల్ అయి అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. దీంతో వారి భవిష్యత్తు ఇబ్బందికరంగా మారిందని, కనీసం బిటెక్ పట్టా ఉంటే ప్రైవేట్ సంస్థలలో ఉపాధీ పొందే అవకాశం ఉంటుందని విద్యార్థులు, విద్యార్థి సంఘం నాయకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వెంటనే సిఎం రేవంత్ రెడ్డి స్పందించి సంబంధించిన అధికారులకు ఆదేశాలు జారీ చేయాలని విద్యార్థులు విజ్ఞప్తి చేస్తున్నారు. బిటెక్ మొదటి సంవత్సరం చదివిన విద్యార్థులకు రూ. 3వేల రూపాయలు ఫీజ్ చెల్లించి మిడ్ ఎగ్జామ్స్ రాసే అవకాశం కల్పించినట్లు మూడవ, నాలుగో సంవత్సరం చదువుతున్న బిటెక్ పూర్తయిన విద్యార్థులకు కూడా అవకాశం కల్పించాలని విద్యార్థి సంఘం నాయకులు సిఎంకి, విద్యాశాఖ అధికారులకు విజ్ఞప్తి చేస్తున్నారు.

## వెలిచాల గెలుపే దిశగా కాంగ్రెస్ కార్యకర్తల ర్యాలీ..



**ప్రజాపక్షం/బెజ్జంకి :** కరీంనగర్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి వెలిచాల రాజేందర్ రావును హస్తం గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరుతూ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు శుక్రవారం మండల పరిధిలోని బెజ్జంకి, చీలాపూర్, రేగులపల్లి, నర్సింహులపల్లి, ముత్తన్నపేట. దాచారం, వీరాపూర్, లక్ష్మీపూర్, బేగంపేట, వడ్లూర్,గూడెం గ్రామాల్లో ప్రధాన రహదారుల వెంట ద్విచక్ర వాహనాలపై ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పార్టీ మండలాధ్యక్షులు ముక్కిస రత్నాకర్ రెడ్డి,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఒగ్గు దామోదర్,చెప్యాల శ్రీనివాస్ గౌడ్, పోతిరెడ్డి రాజశేఖర్ రెడ్డి, ఐలేని శ్రీనివాస్ రెడ్డి, శానగొండ శ్రావణ్, చిలువేరు శ్రీనివాస్ రెడ్డి, జనగాం శంకర్, పోతిరెడ్డి మధుసుధన్ రెడ్డి, బుర్ర తిరుపతి గౌడ్, పులి సంతోష్ గౌడ్, అక్కరవేణి పోచయ్య, రొడ్డ మల్లేశం, రావుల నర్సయ్య, కుంట హరికృష్ణ, బెజ్జంకి పవన్ కుమార్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రాహుల్ గాంధీ ప్రధాని చేయడమే లక్ష్యంగా పనిచేయాలి

## నర్సాపూర్ మాజీ ఎంఎల్ఎ మదన్‌రెడ్డి

**ప్రజాపక్షం/కౌడిపల్లి :** మండల కేంద్రంలో పార్లమెంట్ ఎన్నికల ప్రచారం లో భాగంగా మెదక్ ఎంపీ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్ కు చేతు గుర్తుకు ఓటు వేయాలని ఇంటింటి ప్రచారం నిర్వహించానా నర్సాపూర్ మాజీ ఎమ్మెల్యే మదన్ రెడ్డి, ఈ సందర్భంగా మదన్ రెడ్డి మాట్లాడుతూ కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ఉపాధి హామీ పథకం 100 రోజుల పని కల్పించింది. కాంగ్రెస్ ప్రభుత్వం కాంగ్రెస్మే నని కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడితే ఉపాధి హామీ రోజువారికి 200 నుండి 400 రూపాయలు పెంచుతున్నట్టు కాంగ్రెస్ పార్టీ మేనిఫస్టోలో ప్రకటించడం జరిగిందని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కుటుంబ పరి



పాలన పారదోలి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకున్నాము. అదేవిధంగా కేంద్రంలో కూడా భాజపా ప్రభుత్వ సంకెళ్లు తెంచి కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకొచ్చి రాహుల్ గాంధీని ప్రధానమంత్రి చేయడమే లక్ష్యంగా ప్రతి ఒక్క కార్యకర్త పనిచేయాలని అన్నారు. ఇప్పటికే తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టిన ఐదు నెలలలోనే ఐదు గ్యారంటీ పథకాలను అమలు చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కిందని అన్నారు. మెదక్ పార్లమెంటు అభ్యర్థి నీలం మధు ముదిరాజ్ ని భారీ మెజారిటీ వచ్చేలా కార్యకర్తలందరూ సమిష్టి కృషి చేసి ప్రతి ఒక్క కార్యకర్త గ్రామ స్థాయిలో పనిచేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు నర్సింహారెడ్డి, కౌడిపల్లి మాజీ సర్పంచ్ శివ, ఆంజనేయులు, ఏసిఎస్ వైస్ చైర్మన్ చిన్నంరెడ్డి, కాంగ్రెస్ జిల్లా నాయకులు చంద్రం, దుర్గ గౌడ్, ఆర్యవైశ్య జిల్లా నాయకులు గౌడ శ్రీనివాస్ గుప్తా, భవన నిర్మాణ కార్మిక మండల అధ్యక్షులు వెంకటేశ్వరరావు, మండల ముదిరాజ్ కౌడిపల్లి అధ్యక్షులు భుజంపేట మల్లేష్, గౌడ్ చర్ల పాండు, జిల్లా కాంగ్రెస్ నాయకులు చంద్రం కృష్ణ గౌడ్, తిరుమలేష్, మోతి లాల్ గౌడ్, పెంటా గౌడ్, మక్బూల్ నాసర్ ఖాన్, నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## పోరిక బలరాంనాయక్‌ను భారీ మెజారిటితో గెలిపించాలి



**ప్రజాపక్షం/ఖానాపూర్ :** మహబూబాబాద్ పార్లమెంట్ స్థానం నుండి పోటీ చేస్తున్న కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పోరిక బలరాంనాయక్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని వీరమనేని సాగర్ రావు కోరారు. పోరిక బలరాంనాయక్ విజయాన్ని కాంక్షిస్తూ ఖానాపూర్‌లో శుక్రవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ కాంగ్రెస్ మండల యూత్ అధ్యక్షుడు వీరమనేని సాగర్‌రావు మాట్లాడుతూ భారత రాజ్యాంగం పట్ల గౌరవం లేని దళిత, గిరిజన, మైనారిటీల వ్యతిరేక పార్టీ అయిన బిజెపిని ఎన్నికలలో ఓడించాలని అన్నారు. నిరుద్యోగులకు, రైతులకు న్యాయం చేయలేని బిజెపికి ఓటు అడిగే నైతిక హక్కు లేదని అన్నారు. కాంగ్రెస్‌లో కష్టపడే ప్రతి కార్యకర్తకు గుర్తింపు ఉంటుందని కొత్త పాత అని తేడా లేకుండా అందరిని సమన్వయంతో పార్టీ కోసం కష్టపడాలని పిలుపునిచ్చారు. మృదు స్వభావి, గతంలో యూపిఏ హయంలో కేంద్ర మంత్రిగా సేవలందించిన పోరిక బలరాం నాయక్‌ను అధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## విశిష్టతలు గల ఈ రోజుల్లో అన్ని వర్గాలు యమబిజీ



**ప్రజాపక్షం/నెక్కొండ :** అనుకోకుండా కాకతాళీయంగా శుక్రవారం తెలుగు రాష్ట్రాలతో పాటు దేశంలో అన్ని వర్గాలకు ఒక్కొక్క విశిష్టత ఇదే రోజు రావడం మిరాకిల్‌గా ప్రజలు భావిస్తున్నారు. శుక్రవారం విశాఖపట్నంలోని సింహాద్రి అప్పన్నకు చందనోత్సవం అత్యంత భక్తి శ్రద్దలతో అంగరంగ వైభవంగా నిర్వహిస్తారు. దీనిని దృష్టిలో పెట్టుకొని లక్ష్మీ నరసింహస్వామి భక్తులు ఉమ్మడి తెలుగు రాష్ట్రాల్లో దేవాలయాలలో స్వామిని దర్శించుకున్నారు. ఇళ్లల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఇదే రోజు పరశురామ జయంతి, బసవ మాతంగ జయంతి, రోహిణి నక్షత్ర వ్రతం, దేశ స్వాతంత్ర సమరం నాటి రోజుల్లో ఈ తేదీ సిఫాయిల తిరుగుబాటు 10 మే 1857 జరిగింది. వీటన్నింటికి తోడు ప్రస్తుత పార్లమెంట్ ఎన్నికల ప్రచారం కూడా ముగుస్తున్నది. ఇదే రోజు డాక్టర్ రాజేంద్రప్రసాద్ రెండవసారి రాష్ట్రపతిగా ఎన్నికవ్వడం జరిగింది. అలాగే మనుషులకు, జంతువులకు ఉన్నట్లుగా వృక్షాలకు కూడా స్పర్శ జ్ఞానం ఉందని ఇదే రోజు నిరూపించిన రోజు భారత శాస్త్రవేత్త జగదీష్ చంద్ర బోస్ నిరూపించారు. అలాగే ఈ రోజు అక్షయ తృతీయను దృష్టిలో పెట్టుకొని పలు వ్యాపార వర్గాలు బంగారాన్ని విపరీతంగా అమ్మకాలు చేశారు. ఇన్ని విశేషాలు గల ఈ రోజును అన్ని వర్గాల ప్రజలు అన్ని ప్రాంతాలలో ఎంతో ఆనందోత్సంగా బిజీ బిజీగా గడుపుకున్నారు.

## గుత్తికోయలు వైద్యసేవలను సద్వినియోగం చేసుకోవాలి

**ప్రజాపక్షం/ములుగు జిల్లా ప్రతినిధి :** అడవుల్లో నివసించే గుత్తికోయలు స్థానికంగా అందుబాటులో ఉన్న వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని డాక్టర్ చీర్ల శ్రీకాంత్ కోరారు. ములుగు జిల్లా వెంకటాపూర్ మండల కేంద్రం శివారు 6 కిలోమీటర్లు దూరంలోని తొర్రి చింతలపాడు, 12 కిలోమీటర్ల దూరంలో గల రోలుబండ అటవీ ప్రాంతంలో నివాసం ఉంటున్న గొత్తి కోయ గూడాల్లో శుక్రవారం స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ చీర్ల శ్రీకాంత్ సిబ్బందితో కలిసి వైద్య శిభిరాన్ని ఏర్పాటు చేశారు. గుత్తికోయల చిన్నారులకు వ్యాధి నిరోధక టీకాలను వేయించారు. గర్భిణీలు, బాలింతలకు వైద్య పరీక్షలను నిర్వహించి అవసరమైన వారికి మందులను అందజేశారు.



గూడాల్లో ఏ సింటమాటిక్ ఫీవర్ సర్వేను చేపట్టి మొత్తం 62 ముందుగా పరీక్షించి, వారికి రక్త పరీక్షలు నిర్వహించారు. అవసరమైన మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో హెచ్‌వి పుష్పకుమారి, ఏఎన్‌ఎంలు స్వప్న, కనకలక్ష్మి , ఎల్‌టి కృష్ణ, ఆశా కార్యకర్తలు సరోజన, సౌజన్య, కవిత, సంపూర్ణ, ఇందిర, అటెండర్ ప్రతాప్, తదితరులు పాల్గొన్నారు.

## ఏజెన్సీలో మావోయిస్టు కరపత్రాల కలకలం



**ప్రజాపక్షం/వాజేడు :** మారుమూల ఏజెన్సీ ప్రాంతమైన ములుగు జిల్లా వాజేడు మండల పరిధిలోని దూలపురం, సుందరయ్య కాలనీ నుండి మారుమూల గ్రామాల వరకు రహదారి పొడువున భారత కమ్యూనిస్టు పార్టీ మావోయిస్టు వాజేడు, వెంకటాపురం ఏరియా కమిటీ పేరున కరపత్రాలు వెలిశాయి. వెలిసిన కరపత్రాల్లో దగాకోరు పార్లమెంట్ ఎన్నికలను బహిష్కరించండి, బ్రహ్మణీయ హిందుత్వ ఫాసిస్ట్ బిజెపిని, దానితో అంటగడుతున్న పార్టీలను అన్నింటిని తన్ని తరిమి కొట్టండి, బ్రహ్మణీయ హిందూత్వ పాసిస్ట్ ప్రమాదం నుండి దేశాన్ని భారత నూతన విప్లవాన్ని పురోగమింప చేయండి, ప్రజల విప్లవ రాజకీయాన్ని స్థాపించండి. హిందుత్వమయం చేసి అశాస్త్రీయ, అహేతుకత, అవివేకం వెనుకబాటుతనానికి తీసుకువెళుతున్న నూతన విద్య విధానాన్ని రద్దు చేసి, శాస్త్రీయ విద్యా విధానాన్ని కామన్ స్కూల్ విద్యా విధానాన్ని అమలు చేయాలని కరపత్రంలో పొందుపరచడం జరిగింది. సమాచారం తెలుసుకున్న పోలీసులు కరపత్రాలను తొలగించినట్లు సమాచారం. పార్లమెంట్ ఎన్నికల వేళ మావోయిస్టు కరపత్రాలు కలకలం రేపడంతో ఏజెన్సీ ప్రాంతంలో భయానక వాతావరణం ఏర్పడింది. ఒక వైపు గత నెల రోజులుగా పోలీసులు ముమ్మర తనిఖీలు చేపట్టడం, మరోవైపు మవోయిస్టు కరపత్రాలు వెలువడడంతో ఏ క్షణం ఏం జరుగుతుందోనని ఏజెన్సీ ప్రాంత వాసులు భయాందోళనకు గురవుతున్నారు.

## కార్పొరేట్ సంస్థలకు కొమ్ము కాస్తున్న బిజెపిని ఓడించాలి

**ప్రజాపక్షం/ములుగు జిల్లా ప్రతినిధి :** కార్పొరేట్ సంస్థలకు కొమ్ము కాస్తున్న బిజెపి పార్టీని పార్లమెంట్ ఎన్నికలలో ఓడించాలని లంబాడ హక్కుల పోరాట సమితి నంగారభేరి రాష్ట్ర అధ్యక్షుడు పి ఈశ్వర్‌సింగ్ అన్నారు. తెలంగాణ పీపుల్స్ జాయింట్ యాక్షన్ కమిటీ టిపిజెఏసి కరపత్రాన్ని ములుగు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పస్రా గ్రామంలో టిపిజెఏసి ములుగు జిల్లా కన్వీనర్ ముంజల బిక్షపతి గౌడ్ అధ్యక్షతన కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా లంబాడ హక్కుల పోరాట సమితి నంగారభేరి రాష్ట్ర అధ్యక్షుడు పి ఈశ్వర్‌సింగ్ హాజరై మాట్లాడుతూ స్వేచ్చ, ప్రజాస్వామ్యం, సమానత్వం మత సామరస్యం కోసం కృషి చెద్దామని ఈశ్వర్‌సింగ్ అన్నారు. గత పది సంవత్సరాలుగా మోడీ ప్రభుత్వం ప్రజలకు ఏమి చేసిందని ఆయన ప్రశ్నించారు. ఇప్పుడు 18వ లోక్‌సభ



ఏర్పాటు కోసం దేశంలో ఎన్నికలు జరుగుతున్నాయి ఎప్పుడు లేని విధంగా ఈసారి ప్రత్యేకంగా ఎన్నికలు జరుగుతున్నాయి. భారత రాజ్యాంగాన్ని మారుస్తామని అంటున్న బిజెపిన ఓడించాలి. నిరుద్యోగం దేశంలో విపరీతంగా పెరిగిపోయింది. పెట్రోల్, డిజిల్ ధరలు విపరీతంగా పెరిగాయి. నల్ల చట్టాలను అమలు చేశారని అన్నారు. ఈ ఆవిష్కరణలో నంగారభేరి రాష్ట్ర అధ్యక్షులు పి ఈశ్వర్‌సింగ్, స్వరూప, రమేష్, సతీష్, సాంబయ్య, మంజుల, స్వప్న పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌కు ఓటెస్తే మోసపోయి గోసపడతరు..

**ప్రజాపక్షం/ఖానాపూర్ :** గత అసెంబ్లీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ గెలుపుతో ఇచ్చిన హామీలను అమలు పరచలేదని, ఇప్పుడు కూడా కాంగ్రెస్ పార్టీని గెలిపిస్తే మోసపోయి గోస పడతారని నర్సంపేట మాజీ ఎంఎల్‌ఎ పెద్ది సుదర్శన్‌రెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని వరిధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన సందర్శించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ గత వానాకాలం పంటకు క్వింటాల్‌కు రూ.500 బోనస్ ఇస్తానని మోసం చేశారన్నారు. కాంగ్రెస్ వస్తే కరువు వచ్చిందని, గత బిఆర్ఎస్ పాలనలో వేసవి కాలంలో సైతం చెరువులు నిండు కుండల్లా ఉన్నాయన్నారు. ఆరు గ్యారంటీలు ఎవరికి చేరాయో తెలుపాలన్నారు. ప్రజలు గమనించి బిఆర్ఎస్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఓడిసిఎంఎస్ చైర్మన్ గుగులోత్ రామస్వామి నాయక్, ఎంపిపి వేములపల్లి ప్రకాష్‌రావు, మండల పార్టీ అధ్యక్షుడు మహాలక్ష్మి వెంకటరమణ నర్సయ్య, జడ్పిటిసి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బత్తిని శ్రీనివాస్‌గౌడ్, ఆర్ఎస్ఎస్ కన్వీనర్ కుంచారపు వెంకట్‌రెడ్డి, మాజీ ఎంపిటిసిలు బోడ పుల్‌నాయక్, తాజా మాజీ సర్పంచ్‌లు, గ్రామ పార్టీ అధ్యక్షులు, సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## పార్లమెంట్ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీని ఆదర్శించాలి



**ప్రజాపక్షం/నర్సంపేట :** పార్లమెంట్ ఎన్నికల్లో బిఆర్ఎస్ వరంగల్ పార్లమెంట్ అభ్యర్థి మాలోతు కవితను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరుతూ నర్సంపేట పట్టణంలోని 10వ వార్డులో కౌన్సిలర్ నాగిశెట్టి పద్మప్రసాద్‌లు ఇంటింటి ప్రచారం నిర్వహించారు.ఈ సంద్భంగా పద్మప్రసాద్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ప్రభుత్వం బిఆర్ఎస్ పార్టీతోనే అభివృద్ధి చెందిందని, మరోసారి అవకాశం కల్పించాలని కోరారు. ఈకార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## పిహెచ్‌సిని తనిఖీ చేసిన జిల్లా వైద్యారోగ్యశాఖ అధికారి



**ప్రజాపక్షం/ములుగు జిల్లా ప్రతినిధి :** గోవిందరావుపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ములుగు జిల్లా వైద్యారోగ్యశాఖ అధికారి డాక్టర్ అప్పయ్య శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. మొదటగా ఇటీవల నిర్మించిన బర్త్ వెయిటింగ్ వార్డును పరిశీలించి ముందు ఉన్న చెత్తను, పిచ్చి మొక్కలను తొలగించాల్సిన వైద్యాధికారి డాక్టర్ చంద్రకాంతిని ఆదేశించారు. తర్వాత ఓపి రిజిస్టర్‌ను, గర్భిణీ స్త్రీల రిజిస్టర్, అసంక్రమిత వ్యాధుల రిజిస్టర్స్‌ను కూడా పరిశీలించారు. డెలివరీ డేట్ ఉన్న మౌనిక అనేక గర్భిణీకి ఫోన్ చేసి డెలివరీ అయ్యింది లేనిది తెలుసుకున్నారు. ఆమె సమాధానం ఇస్తూ 8వ తేదీన వరంగల్‌లోని ప్రయివేట్ ఆసుపత్రిలో డెలివరీ అయ్యి మగ శిశువుకు జన్మనిచ్చినట్లు తెలిపారు. ఆపరేషన్ వలన జరిగే అనార్థలను ఆమెకు వివరించారు. ప్రతి గ్రామంలో జరుగుతున్న ఎన్ఆర్ఈజిఎస్ పనుల స్థలాల్లో ఓఆర్ఎస్ ప్యాకెట్లు ఆశాలు పంచుతున్నారు. అది ఇంకా ఉదృతం చేయాలని, ప్రజలందరికి వడదెబ్బపై అవగాహన కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ చంద్రకాంత్, డాక్టర్ అనూష, సూపర్‌వైజర్ లక్ష్మి , స్టాఫ్ నర్స్, వైద్య సిబ్బంది ఉన్నారు.

## ఎస్ఎంహెచ్ వసతి గృహాలు ఏర్పాటు చేయాలని మంత్రికి విజ్ఞప్తి

**ప్రజాపక్షం/మహాదేవపూర్ :** జిల్లా వ్యాప్తంగా ఎస్ఎంహెచ్ వసతి గృహాలను ఏర్పాటు చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కుమ్మరి రాజ్ కుమార్ రాష్ట్ర ఐటి,పరిశ్రమలు శాసనా సభా వ్యవహారాల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుకు విజ్ఞప్తి చేసారు. మంత్రి మహాదేవపూర్‌కు వచ్చిన సందర్భంగా మర్యాదపూర్వకంగా కలిసి భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా నెలకొన్న విద్యాసమస్యల పరిశ్కారానికి చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేసినట్లు వెల్లడించారు. జిల్లా కేంద్రంలో ఇంటర్, డిగ్రీ చదువుకునే విద్యార్థులకు వసతి గృహాలు లేక అనేక ఇబ్బందులెదుర్కొంటున్నారని పేర్కొన్నారు.

## ఉపాధి కూలీలకు మజ్జిగ ప్యాకెట్ల పంపిణీ



**ప్రజాపక్షం/నిజాంపేట్ :** నిజాంపేట మండలం లోని నస్కల్ రాంపూర్ గ్రామలలో కాంగ్రెస్ పార్టీ మెదక్ పార్లమెంట్ అభ్యర్థి నీలం మధు కు మద్దతుగా కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు శుక్రవారం రోజున ఉపాధి కూలీలకు మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేశారు. నీలం మదు చేయి గుర్తుకు ఓటు వేసి అధిక మెజార్టీతో గెలిపించాలని వారు తెలిపారు. అనంతరం ఇంటింటి ప్రచార కార్యక్రమం నిర్వహించారు. ప్రచారంలో భాగంగా గడిచిన నాలుగు నెలల్లోనే ప్రజాపాలన పేరుతో రాష్ట్రంలోఆరు గ్యారంటీల పథకాలు సాధించిన ఘనత కాంగ్రెస్ కి దక్కిందన్నారు. 6 గ్యారంటీలను గడప గడపకు తిరుగుతూ గ్రామస్తులకు వివరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ప్రకారం ఆగస్టు 15 తేదీలోపు రెండు లక్షల రుణమాఫీ అమలు చేసి తీరుతుందని వారన్నారు. బిసి సామాజిక వ్యక్తి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నీలం మధు కు మద్దతుగా చేయి గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాతి లక్ష్మి గౌడ్, జెల్లా లక్ష్మణ్ గౌడ్, భూమా గౌడ్, గుమ్ముల అజయ్, మెట్టు వెంకట్, మన్నె జలంధర్, శ్రీనివాస్, ప్రశాంత్ బాబు, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరు ఓటు హక్కు సద్వినియోగం చేసుకోవాలి

**ప్రజాపక్షం/పాపన్నపేట :** ఓటర్లు ఎలాంటి ప్రలోభాలకు, భయ భ్రాంతులకు లోను కాకుండా నిర్భయంగా ఓటు హక్కు వినియోగించుకోవాలని పార్లమెంట్ ఎన్నికల అబ్జర్వర్ డాక్టర్ రామేశ్వర్ సింగ్ సూచించారు. శుక్రవారం ఆయన పాపన్నపేట ఎస్సై నరేష్ తో కలిసి మండల పరిధిలోని కొత్తపల్లి, యూసుఫ్ పేట పాపన్నపేట ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా మండలంలో క్రిటికల్ పోలింగ్ కేంద్రాలు ఏమేమి ఉన్నాయి అని ఎస్ఐ నరేష్ ను అడిగి తెలుసుకున్నారు. ప్రజాస్వామ్య దేశంలో ఓటు హక్కు ఎంతో విలువైందని, ఓటర్లు 100 ఓటు హక్కు వినియోగించుకోవాల్సిందిగా ఆయన సూచించారు. మండలంలో ఏలాంటి అవాంఛనీయుల సంఘటన జరగకుండా బందోబస్తు చర్యలు చేపట్టాల్సిందిగా పాపన్నపేట ఎస్సైకి సూచించారు. అనంతరం పాపన్నపేట పోలీస్ స్టేషన్ సైతం పరిశీలించారు. ఆయన వెంట పోలీస్ సిబ్బంది తదితరులున్నారు.

## మోదీతోనే దేశం అభివృద్ధి సంగారెడ్డి : గోదావరి



**ప్రజాపక్షం/రేగోడు :** జహీరాబాద్ పార్లమెంట్ సభ్యుడు బీబీ పాటిల్ గెలుపు ఖాయమని సంగారెడ్డి జిల్లా అధ్యక్షురాలు గోదావరి అన్నారు. శుక్రవారం రేగోడులో ఇంటింటికి ప్రచారం నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ భారీ మెజార్టీతో జహీరాబాద్ పార్లమెంటు సభ్యుడు బీబీ పాటిల్ భారీ మెజార్టీతో గెలిపించాలని అన్నారు. అయోధ్యలో రామ మందిర్ నిర్మాణం చేపట్టి హిందువుల 500 ఏళ్ల కలను బిజెపి ప్రభుత్వం నెరవేర్చిందని ప్రజలందరూ మోడీ వైపే ఉన్నారని మరోసారి ఆశీర్వదించాలని, బిజెపి పార్టీ సంగారెడ్డి జిల్లా అధ్యక్షురాలు గోదావరి అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి కన్వీనర్ చంద్రశేఖర్, మండల అధ్యక్షుడు సంగమేశ్వర్, సర్జన, వీరన్న, సతీష్ గౌడ్, అంజయ్య పాల్గొన్నారు.

## పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన ఎంపీడీవో శంకర్

**ప్రజాపక్షం/అల్లాదుర్గం :** అల్లాదుర్గం మండల కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, మండల పరిషత్ పాఠశాలల్లో పోలింగ్ కేంద్రాలను ఎంపీడీవో శంకర్ పర్యవేక్షించారు. పోలింగ్ కేంద్రాలకు వచ్చే ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించాలని, టాయిలెట్స్, మంచినీటి సౌకర్యం ఉండాలని, పోలింగ్ సిబ్బందికి భోజన వసతి కల్పించాలని పంచాయతీ సెక్రటరీ ప్రభాకర్ ను ఆదేశించారు. పోలింగ్ జరిగే ప్రాంతంలో పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.

# గజ్వేల్ నియోజకవర్గంలో... ముదిరాజుల సత్తా చాటుదాం

**ప్రజాపక్షం/గజ్వేల్ :** ముదిరాజుల సంక్షేమానికి కృషి చేసిన బిఆర్ఎస్ అధినేత కేసిఆర్ కు అండగా నిలిచి ఇక్కడి నుండి ఎంపీగా పోటీ చేస్తున్న అభ్యర్థి వెంకట్రాం రెడ్డిని గెలిపించి సత్తా చాటుదామని రాష్ట్ర ముదిరాజ్ మహాసభ ఉపాధ్యక్షులు, నాచగిరి ట్రస్టు బోర్డు మాజీ చైర్మన్ కొట్టాల యాదగిరి ముదిరాజ్ పేర్కొన్నారు. శుక్రవారం గజ్వేల్ లో ముదిరాజ్ ముఖ్యనేతల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ముదిరాజులు బిఆర్ఎస్ అభ్యర్థి వెంకట్రాంరెడ్డికి మద్దతుగా నిలవాలని తీర్మానించారు. కెసిఆర్ పై ఎన్ని విమర్శలు వచ్చినప్పటికీ ముదిరాజుల ఆర్థికాభివృద్ధిని దృష్టిలో పెట్టుకొని చెరువులు, కుంటలు, ప్రాజెక్టులపై చేపలు పట్టే హక్కులు కల్పించినట్లు తెలిపారు. అంతేకాకుండా పట్టిన చేపలను విక్రయించేందుకు వాహన సదుపాయాలు కల్పించి ప్రోత్సహించిన కేసీఆర్ ను మరిచిపోవద్దని హితవు పలికారు. ముదిరాజుల ఆత్మగౌరవాన్ని పరిరక్షించే క్రమంలో కోకాపేటలో చక్కటి భవన నిర్మాణానికి స్థలాన్ని కేటాయించి నిధులు సమకూర్చిన ఆయన సేవలు ఎప్పుడూ గుర్తుంటాయని అన్నారు. అలాగే బిసి డి నుండి బీసీఏ రిజర్వేషన్ మార్పుకు కెసిఆర్ తన వంతు కృషి చేయగా, ఆయనకు అండగా ఉండడం న్యాయంగా ఉంటుందని అన్నారు. ముదిరాజులు ఐక్యంగా ఉండి ముందుకు సాగుదామని, విడిపోతే గోసపడతామనే విషయాన్ని మర్చిపోవద్దని చెప్పారు. పూర్వ కలెక్టర్, ఇప్పటి బిఆర్ఎస్ అభ్యర్థి వెంకట్రాంరెడ్డికి ప్రతి అంశంపై పూర్తి అవగాహన ఉందని, దీనిని దృష్టిలో పెట్టుకొని ఆయనకు



అండగా నిలుద్దామని స్పష్టం చేశారు. తద్వారా ఆయన ఏర్పాటు చేసే ట్రస్టు ద్వారా కూడా వివిధ రకాల సేవలు అందుతాయని వివరించారు. ఈ కార్యక్రమంలో నేతలు నర్సింలు, చంద్రం, సత్యం, అంజనేయులు, భాస్కర్, రమేష్ , బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి, కాంగ్రెస్ ఫేక్ ప్రచారాలను తిప్పికొట్టాలి



మాజీ మంత్రి హరీష్‌రావు

**ప్రజాపక్షం/సిద్దిపేట ప్రతనిధి :** బిజెపి, కాంగ్రెస్ ఫేక్ ప్రచారాలను తిప్పికొట్టాలని మాజీ మంత్రి హరీష్‌రావు పిలుపునిచ్చారు. సిద్దిపేటను అభివృద్ధిలో అగ్రగ్రామిగా నిలిపింది బిఆర్ఎస్ ప్రభుత్వం మన్నారు. కాంగ్రెస్ వచ్చాకే కరువు వచ్చిందని.. కరెంట్ కష్టాలు మొదలైనాయన్నారు. యువతకు ఇస్తానన్న నిరుద్యోగ భృతి కాంగ్రెస్ నేతలు తుస్సు మనిపించారన్నారు. యువత ఆలోచించాలని..రేపటి భవిష్యత్ కోసమే కెసిఆర్ లాంటి నాయకుడు కావాలని పిలుపునిచ్చారు. సిద్దిపేటలో చిన్నకోడూరు మండలం అనంతసాగర్ గ్రామానికి చెందిన 20 మంది, చర్లఅంకిరెడ్డిపల్లి నాయకులు మాజీ మంత్రి హరీష్‌రావు సమక్షంలో బిఆర్ఎస్‌లో చేరగా గులాబీ కండువాలు వేసి సాదరంగా ఆహ్వానించారు. ఈసందర్భంగా హరీష్‌రావు మాట్లాడుతూ కాంగ్రెస్ ఆరుగ్యారంటీలను అమలు చేస్తామని ప్రజలను నమ్మించి మోసం చేసిందని విమర్శించారు. ఆరుగ్యారంటీలో ఒకటి మాత్రమే పాక్షికంగా అమలుచేసిందన్నారు. మహిళలకు ఇస్తానన్న 2500 రూపాయలు, స్కూటీలు ఇవ్వలేదని, నిరుద్యోగ మాటనే మరిచిపోయారని విమర్శించారు. సిద్దిపేట అభివృద్ధిని చూసి ఓర్వలేక అభివృద్ధిని అడ్డుకునే వారికి మధ్య పోటీ జరుగుతుందన్నారు. సిద్దిపేటను అభివృద్ధిలో రాష్ట్రానికి మోడల్ గా నిలిచిన బిఆర్ఎస్ పార్టీని గెలిపించాలన్నారు. యువత ఆలోచించి రేపటి భవిష్యత్ కోసమే బిఆర్ఎస్‌ను గెలిపించాలన్నారు. బిఆర్ఎస్ నేతలు భూంరెడ్డి, శ్రీనివాస్, ఉమేశ్ పాల్గొన్నారు.

## హనుమాన్ భక్తులకు బిక్ష ప్రారంభించిన మాజీ మంత్రి హరీష్‌రావు



**ప్రజాపక్షం/సిద్దిపేట ప్రతినిధి :** సిద్దిపేట గణేశ్‌నగర్ ప్రసన్నాంజనేయ ఆలయంలో మాజీ మంత్రి హరీష్‌రావు ప్రత్యేక పూజలు చేశారు. ఈసందర్భంగా మాజీ మంత్రి హరీష్‌రావు మాట్లాడుతూ హనుమాన్ నామ స్మరణ.. సర్వపాప హరణ అన్నారు. ఆంజనేయ స్వామి అనుగ్రహం ఎక్కడ ఉంటే అక్కడ విజయం సిద్ధిస్తుందన్నారు. స్వామి ఆశీస్సులతో శుభం కలుగాలని, ఆయురారోగ్యాలతో ఉండాలని ప్రార్థించారు. శ్రీప్రసన్నంజనేయ స్వామి చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో ప్రతి ఏట 2వేల మంది హనుమాన్ మాలదారులకు బిక్ష ఏర్పాటు చేయటం అభినందనీయమన్నారు. హనుమాన్ స్వాములతో కలసి బిక్ష చేయటం గొప్ప ఆనందం కలిగించిందని, ఇంకంటే గొప్ప పుణ్యం ఏముందన్నారు. హనుమాన్ స్వాములకు మొట్టమొదటి బిక్ష సిద్దిపేటలో ప్రారంభమైందని, ఆదర్శంగా నిలిచిందన్నారు. సిద్దిపేట అధ్యాత్మికతకు..భక్తి పారవశ్యాన్ని సంతరించుకున్న ప్రాంతమన్నారు. ఇదే స్ఫూర్తితో హనుమాన్ మాలదారులకు బిక్షకు నెలవుగా మారిందన్నారు. ఆనంతరం హనుమాన్ భక్తులతో కల్సి బిక్ష చేశారు. ఈకార్యక్రమంలో ఆలయట్రస్తు ప్రతినిధులు సత్యనారాయణ, అర్చకులు వెంకటరమణచార్యలు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో...పది స్థానాలు కైవసం చేసుకుంటాం



**ప్రజాపక్షం/గజ్వేల్ :** ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వాన్ని దేశ ప్రజలు కోరుకుంటున్నట్లు బిజెపి జిల్లా అధికార ప్రతినిధి పూదరి నందన్ గౌడ్ పేర్కొన్నారు. శుక్రవారం వేలూరులో పలువురు బిజెపిలో చేరిన సందర్భంగా మండల పార్టీ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బాల్రెడ్డి, పంజాల వెంకట్ గౌడ్ తో కలిసి ఆయన మీడియాతో మాట్లాడారు. రాష్ట్రంలో పది పార్లమెంటు స్థానాలను బిజెపి దక్కించుకోనుండగా, అందులో మెదక్ స్థానం ఖాయమని స్పష్టం చేశారు. రాజ్యాంగాన్ని మారుస్తారని అసత్య ప్రచారం చేస్తున్న కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలకు ప్రజలు బుద్ధి చెప్పాలని, చీకటి ఒప్పందంతో బిజెపి లక్ష్యంగా వారు విమర్శలు చేస్తున్నట్లు ఆరోపించారు. దేశంలో నరేంద్ర మోడీ నాయకత్వం అత్యంత అవసరమని, బిజెపి గెలుపు చారిత్రాత్మకమని అన్నారు. అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని పవిత్ర గ్రంథం గా బిజెపి భావిస్తుండగా, దేశంలో అసమానతలు తొలగిపోవాలని, దేశ అభివృద్ధికి సహకరించాలని కోరారు. రాష్ట్ర సంక్షేమం, అభివృద్ధికి ప్రధాని మోడి ప్రాధాన్యతనిస్తూ నిధులు కేటాయించగా, పార్లమెంట్ ఎన్నికల్లో గెలుపు కోసం దుష్ప్రచారం చేస్తున్నట్లు చెప్పారు. మెదక్ పార్లమెంటు నుండి రఘునందన్ రావును గెలిపించి అండగా నిలవాలని వివరించారు.

## తాళం వేసిన ఇంట్లో చోరీ



**ప్రజాపక్షం/పాపన్నపేట :** తాళం వేసిన ఇంట్లో చోరీ జరిగిన సంఘటన పాపన్నపేటలో శుక్రవారం చోటు చేసుకుంది. ఎస్సై నరేష్ కథనం ప్రకారం గ్రామానికి చెందిన రేశబోయిన నాగరాజు హైదరాబాద్ లో ఉంటున్నాడు. ఈ క్రమంలో గురువారం అర్ధరాత్రి సమయంలో గుర్తు తెలియని వ్యక్తులు ఇంటి తాళం పగుల గొట్టి ఇంట్లో ఉన్న బీరువాలో నుండి 30తులాల వెండి వస్తువులు, 43 అంగుళాల ఎల్ఈడి టీవీని ఎత్తుకెళ్లారు. శుక్రవారం ఉదయం సమయంలో ఇంటి సమీపంలో ఉన్న వారు గమనించి కుటుంబీకులకు సమాచారం అందించారు. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని పరిశీలించారు.

## ఘనంగా బసవేశ్వర జయంతి



**ప్రజాపక్షం/అల్లాదుర్గం :** అల్లాదుర్గం మండల పరిధిలోని ఆయా గ్రామాల్లో బసవేశ్వర జయంతిని ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. అల్లాదుర్గం, బహిరన్ దెబ్బ, ముస్లాపూర్, గడి పెద్దాపూర్ గ్రామాలలో బసవ జయంతి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బసవేశ్వరుని బోధనలు ప్రపంచానికి మార్గదర్శకమని ఆయన చూపిన బాటలో ప్రతి ఒక్కరు నడవాలని, సమ సమాజ స్థాపన కోసం నిరంతరం కృషి చేసిన బసవేశ్వర సేవలు మరువలేనివని వారు కొనియాడారు. కార్యక్రమంలో చెన్నప్ప, ప్రభు, ధనుంజయ్, వీరప్ప, చంద్రయ్య, తదితరులున్నారు.

## మెదక్ పార్లమెంట్ బిఆర్ఎస్ అభ్యర్థిని గెలిపించాలి

**ప్రజాపక్షం/నర్సాపూర్ :** మెదక్ పార్లమెంట్ అభ్యర్థి వెంకట్రాంరెడ్డిని అధిక మెజార్టీతో గెలిపించలని టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఉప్పలపు శ్రీనివాస్ గుప్తా అన్నారు. టిఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలకు రైతుబంధు, కల్యాణ లక్ష్మి, షాదీ పథకాలు ప్రజలకు అందించామని ఆయన అన్నారు. మాజీ ముఖ్యమంత్రి చంద్రశేఖర రావు చేసిన అభివృద్ధి చూసి అనేకమంది కాంగ్రెస్ బిజెపి పార్టీలు ఎలాంటి అభివృద్ధి చేయలేదని 6 గ్యారంటీలు ప్రజలకు అందడంలో కాంగ్రెస్ పార్టీ విఫలమైందన్నారు. టిఆర్ఎస్ చేసిన పనులు అభ్యర్థి వెంకట్రాంరెడ్డి గెలిపిస్తాయన్నారు.

## మెదక్ పార్లమెంట్ సీట్ కాంగ్రెస్‌కె కైవాసం

**ప్రజాపక్షం/నిజాంపేట్ :** మెదక్ పార్లమెంటు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నీలం మధును అధిక మెజార్టీతో గెలిపించుకుంటామని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నాతి లక్ష్మ గౌడ్ అన్నారు. కాంగ్రెస్ పార్టీ 6 గ్యారంటీలు ప్రజలకు మేలు చేకూరుస్తున్నాయని ఆయన అన్నారు. డాషింగ్ అండ్ డైనమిక్ హీరో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజా పాలన చూసి అనేకమంది టిఆర్ఎస్ బిజెపి పార్టీలు వీడి కాంగ్రెస్ పార్టీలోకి వస్తున్నారని ఆయన అన్నారు. పిడికెడు మంది మొదలైన కాంగ్రెస్ పార్టీ నేడు పెద్ద సముద్రంల మారి రాష్ట్ర రాజకీయాలకు ఒక నూతన ఉత్సాహాన్ని తీసుకువచ్చిందని 10 సంవత్సరాల తెలంగాణ కు పట్టిన పీడ వదులుతుందని ఆయన అన్నారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో మెదక్ పార్లమెంట్ అభ్యర్థి నీలం మధును అత్యధిక మెజార్టీతో గెలిపించి రేవంత్ రెడ్డికి రాహుల్ గాంధీకి గిఫ్ట్ గా అందిస్తామని ఆయన తెలిపారు.

# వలసవాదులకు ఓటుతో బుద్ధి చేప్పాలి

## ఎంఎల్ఎ పల్ల రాజేశ్వర్‌రెడ్డి

**ప్రజాపక్షం/వేలేరు :** గతఅసెంబ్లీ ఎన్నికలలో ఒకపార్టీ గుర్తుమీద గెలిచి మరొకపార్టీలోకి వెళ్లిన వలసవాదులకు మే 13న జరిగేపార్లమెంట్ ఎన్నికలలో ప్రజలు ఓటు బ్యాంక్‌తో బుద్ధి చెప్పాలని జనగామ ఎంఎల్ఎ పల్ల రాజేశ్వర్‌రెడ్డి అన్నారు.శుక్రవారం వేలేరు మండలంలోని వివిధగ్రామాలలో బిఆర్ఎస్ పార్టీమండలఅధ్యక్షుడు మరిజె నర్సింగారావు ఆద్వర్యంలో జనగామ ఎంఎల్ఎ పల్ల రాజేశ్వర్‌రెడ్డి బైక్‌ర్యాలీనిర్వహించి మాట్లాడారు ,స్టేషన్‌పూర్ ఎంఎల్ఎ కడియం శ్రీహరి ఎక్కడో పుట్టి ఎక్కడో పెరిగినోనికి ఈప్రాంతం అభివృద్ధి గూర్చి అతనికి ఏమితెలుసునని నీలాగా ఒకపార్టీలో గెలిచి మరొక పార్టీలో చేరలేదని నీలాగాకాంట్రాక్టర్లను బెదిరించి కోట్ల రూపాయల విలువచేసే బిల్డింగ్‌లు కట్టుకోలేదని,ఏకాంట్రాక్టర్‌వద్ద కమీషన్లు తీసుకోలేదని స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయడం చేతగాకనే తన సార్థం కోసం కూతురికి ఎంపి టికెట్ కోసం బిఆర్ఎస్ పార్టీని ఒదిలి కాంగ్రెస్ పార్టీలో చేరిన కడియం శ్రీహరి నీవువిమర్శలు చేయడం సరైందికాదన్నారు వేలేరు మండలానికి సాగునీరు అందించడం కోసం మాజీ సిఎం కెసిఆర్ నుండి 104 కోట్ల రూపాయలు మంజూరు చేయించి వివిధగ్రామాలకు సాగునీరు అందించి కనపడడంలేదాఅని ఎద్దేవాచేశారు వేలేరు మండలంలో అనేక అభివృద్ధి పనులు చేపట్టానని అదిమీకు కనిపించడంలేదాఅని ప్రశ్నించారు కాంగ్రేస్ ప్రభుత్వం ప్రవేషపెట్టిన ఏఒక్క సంక్షేమపథకం కూడా పేదప్రజలకు అందలేదని మండలంలోని పేదప్రజలు నాయొక్క నీలిమ హాస్పిటల్ ఉచితంగా వైద్యం చేస్తానని హామీఇచ్చారు త్వరలో జరిగే పార్లమెంట్ ఎన్నికలలో బిఆర్ఎస్ ఎంపి అభ్యర్థి ఎం సుధీర్



కుమార్‌ను అత్యధికమెజార్టీతో గెలిపించాలని అలాగే ఖమ్మం,నల్గొండ,వరంగల్ ఎంఎల్‌సి అభ్యర్థి ఏనుగుల రాకేష్‌రెడ్డి మొదటి ప్రాధాన్యతాఓటు వేసి గెలిపించాలని కోరారు కార్యక్రమంలో మండలఅధ్యక్షుడు నర్సింగారావు,జడ్‌పిటిసి చాడ సరిత, ఎంఎల్‌సి అభ్యర్థి ఏనుగుల రాకేష్‌రెడ్డి, వైస్‌ఎంపిపి సంపత్, కోఆప్షన్‌సభ్యుడు జాని, ఎంపిటిసి జ్యోతి, మాజిసర్పంచ్ మాధవరెడ్డి,మండలయూత్‌అధ్యక్షుడు గోవింద సురేష్,ఇట్టబోయిన భూపతిరాజు తదితరులు పాల్గొన్నారు.

## పోటాపోటీన ఇంటింటా ప్రచారం

**ప్రజాపక్షం/పాపన్నపేట :** పాపన్నపేట మండల పరిధిలో పలు గ్రామాలలో ఇంటింటా ప్రచారం పోటాపోటీన శుక్రవారం జరిగింది. నిన్నటి వరకు సభలు, సమావేశాలు, రోడ్డు కార్నర్ షో లాంటి కార్యక్రమాలతో ప్రచారం చేపట్టారు. ఎన్నికల ప్రచారం శనివారం తో ముగియడంతో నమూనా ఈవీఎంలతో పలు పార్టీల నాయకులు ఇంటింటా ప్రచారం చేపట్టారు. కాంగ్రెస్, బిజెపి, బీఆర్ఎస్, పార్టీల నాయకులు పార్టీ కండవాలు కప్పుకొని కరపత్రాలు పంచుతూ పార్టీ ప్రచారాలు చేపట్టారు. దీనితో గ్రామాలలో రాజకీయ సందడి నెలకొంది. శాసనసభ ఎన్నికల్లో కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు ప్రధానంగా పోటీ పడగా పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపి, కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు ప్రధానంగా పోటీ పడుతున్నాయి. మూడు పార్టీలు పోటీ పడడంతో ఏ పార్టీ విజయకేతనం ఎగరవేస్తుందో అర్థం కాలేని పరిస్థితిలో రాజకీయ విశ్లేషకులు ఉన్నారు.

## తెలంగాణకు కెసిఆర్ శ్రీరామరక్ష

**ప్రజాపక్షం/కొండపాక :** పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం రోజున ఆరేపల్లి, వెలికట్ట, రవీంద్రనగర్, విశ్వనాథపల్లి, గ్రామాలలో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి వెంకట్రాంరెడ్డికి మద్దతుగా గ్రామ అధ్యక్షుడు కోడెల మల్లేశం ఆధ్వర్యంలో విస్తృతంగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దొంగ హామీలతో, మోసపూరిత మాటలతో గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని, మతతత్వ రాజకీయాలు చేస్తున్న బిజెపిని చిత్తుగా ఓడించాలని, ప్రజలను కోరారు.కేసీఆర్ ప్రభుత్వంలో ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ఇంటింటికి వివరిస్తూ వెంకట్రాంరెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో అర్జున్ పట్ల కనకయ్య, మిట్టపల్లి కనకయ్య, నాల్గం శ్రీకాంత్, రాములు, సాయితేజ, బాలరాజు, రవి, ప్రవీణ్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## బిజెపికి ఎంఆర్‌పిఎస్ మద్దతు మాదిగలను అవమానించడమే

**ప్రజాపక్షం/ఆత్మకూరు :** బీజేపికి ఎంఆర్‌పిఎస్ మద్దతు మాదిగలను అవమానించడమేనని కాంగ్రెస్ ఎస్‌సి సెల్ ఆత్మకూరు మండల అధ్యక్షులు బిక్షపతి అన్నారు. శుక్రవారం ఆయన ఆత్మకూరులో విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ గత సంవత్సరం సెప్టెంబర్ 11న సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్‌లో ప్రధాని నరేంద్రమోడీతో ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు మందక్రిష్ణ మాదిగ చేసుకున్న ఒప్పందం మాదిగల ఓట్లను నిస్సిగ్గుగా దండుకోవడమేనని ఆరోపించారు.

గతంలో నరేంద్ర మోడీ రాజ్యసభలో ఎబిసిడి వర్గీకరణ సాధ్య కదని ప్రకటించిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు.

## అభివృద్ధి పనులు బిజెపితోనే సాధ్యం

**ప్రజాపక్షం/హసన్‌పర్తి :** అభివృద్ధి పనులు జరగాలంటే కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వంతోనే సాధ్యమని వరంగల్ పార్లమెంటు బీజేపీ అభ్యర్థి ఆరూరి రమేశ్ అన్నారు. శుక్రవారం గ్రేటర్ వరంగల్ పరిధిలోని వంగపహాడ్, హసన్‌పర్తిలో పార్లమెంటు ఎన్నికల ప్రచారంలో భాగంగా ఏర్పాటుచేసిన కార్నర్ మీటింగ్‌లో ఆరూరి రమేశ్ మాట్లాడుతూ.. మీరు ఆశీర్వదిస్తే తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ఇచ్చిన హామీల అమలు చేయాలని కొట్లాడుతాను. వరంగల్ పార్లమెంటు సమస్యలను పరిష్కరించుటకు కృషి చేస్తాను. గత పదేళ్ల మోడీ పాలనలో శాంతి నెలకొంది. మోడీ ప్రభుతలో నాలాంటి వాళ్లు ఎంపీగా ఉంటే మీ సమస్యలన్నీ తీరుస్తానని హామీ ఇస్తున్నా. మోడీని నిండు మనస్సుతో ఆశీర్వదించాలని కోరుతున్నాను. పేద వర్గాల సమస్యల తెలిసిన వాడిని. కేంద్రంలో పేదిరికం నుంచి వచ్చిన బీసీ బిడ్డ ప్రధానమంత్రిగా ఉన్నారు. మీ సమస్యలు పరిష్కారం చూపించగలిగే సత్తా ఉన్న పార్టీ బీజేపీ మాత్రమే. నేను వరంగల్ ప్రజలకు కొత్త ఏమీ కాదు. కులం, మతంతో పార్టీలతో సంబంధం లేకుండా ప్రజలు నన్ను ఆదరిస్తున్నారు. ఇక కాంగ్రెస్, బీఆర్ఎస్ అభ్యర్థులు ఇక్కడ ప్రజలకు పెద్దగా తెలియదు. కాంగ్రెస్ నుంచి వచ్చే కడియం శ్రీహరి బొమ్మ పెట్టుకొని ఓట్లు అడగటానికి వస్తుంది. కడియం శ్రీహరిని నమ్మే



పరిస్థితిలో లేరు. ఆయన కూతురిని ఎలా నమ్ముతారు. నా వ్యక్తిత్వం దెబ్బతీసే విధంగా మాట్లాడే కడియం శ్రీహరికి పుట్టగతులు ఉండవు. వర్ధన్నపేట నియోజకవర్గంలో నేను చేసిన అభివృద్ధి మీ కళ్ల ముందే కనిపిస్తోంది. నన్ను ఓడించడం కోసం ఎన్ని కుట్రలు చేశారో మీ అందరికీ తెలుసు. మీ అందరికీ సేవ చేయడం కోసం బీజేపీ నాకు ఎంపీ అభ్యర్థిగా బైజేపీ అవకాశం కల్పించింది. వర్ధన్నపేటలో 2014, 2018 ఎన్నికల్లో నాకు ఇచ్చిన మెజార్టీ మళ్లీ తిరగరాయాలి. ఈ కార్యక్రమంలో క్రమశిక్షణ కమిటీ ఛైర్మన్ మార్తినేని ధర్మారావు, రాష్ట్ర ఎస్సీ మోర్చా అధ్యక్షుడు కొండేటి శ్రీధర్, హసన్‌పర్తి జడ్పీటీసీ సునీత, కార్పొరేటర్ గురుమూర్తి శివకుమార్, తాళ్లపల్లి కుమారస్వామి, రామచంద్రారెడ్డి, హసన్‌పర్తి మాజీ ఎంపీటీసీ పిట్టల కుమారస్వామి, సొసైటీ ఛైర్మన్ జక్కు రమేశ్‌గౌడ్, బీజేపీ నాయకులు గోపు రాజ్‌కుమార్, శ్రావణ్‌కుమార్, తోకల రఘుపాల్‌రెడ్డి, రమేశ్, అశోక్, పెద్దమ్మ శ్రీనివాస్, బుద్దె శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## బీసీలకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం




**ప్రజాపక్షం/కాజీపేట :** రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలకు అండగా నిచిందని కాంగ్రెస్ పార్టీ వరంగల్ ఎంపీ అభ్యర్థి కడియం కావ్య అన్నారు. కాజీపేట పాతిమా నగర్‌లోని వైష్ణవి గ్రాండ్ హోటల్‌లో నిర్వహించిన బీసీల ఆత్మీయ సమ్మేళనంలో వరంగల్ ఎంపీ అభ్యర్థి కడియం కావ్య ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు.రాష్ట్రంలో గడిచిన ఎన్నికలలో ప్రజావ్యతిరేఖ విధానాలు అవలంబిస్తున్న బీఆర్ఎస్ పార్టీకి బుద్ధి చెప్పినట్లే దేశంలో బీజేపికి గుణపాఠం చెప్పాలని అన్నారు.రాష్ట్రంలో కాంగ్రెస్ అన్ని వర్గాలకు న్యాయం చేస్తున్నదని అన్నారు.కేంద్రంలో కూడా అధికారంలోకి వచ్చిన వెంటనే బీలతో పాటు అన్ని వరాయగలకు కాంగ్రెస్ న్యాయం చేస్తుందని, అందుకే ఐదు న్యాయ్ గ్యారెంటీల పేరుతో రాహుల్ గాంధీ మేనిఫెస్టో రూపొందించారని అన్నారు.కేంద్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రాగానే దేశ వ్యాప్తంగా కుల గణయ చేస్తుందని అన్నారు.బీజేపి బీసీల రిజర్వేషన్లు తొలగించాలని కుట్రలు చేస్తున్నదని అన్నారు. మోడీ ప్రభుత్వం అన్ని ప్రభుత్వ రంగాలను అమ్మి వేసి కార్పోరేట్లకు దాసోహం అయిందని, ఎంతో మంది ఉద్యోగులను రోడ్డు పాలు చేసిందని అన్నారు. మళ్లీ బీజేపి వస్తే బీసీలతో పాటు దళితులు, ఆదివాసీలు,మైనారిటిలు అన్ని వర్గాల ప్రజలు రోడ్డున పడుతారని అన్నారు. పార్లమెంట్ ఎన్నికలలో మే 13న బీజేపికి దిమ్మ తిరిగే సమాధానం ఇవ్వాలని, కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న తనను భారీ మెజారిటితో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర నాయకులు బైరి రవిక్రిష్ణ గౌడ్, జిల్లా బీసీ నాయకులు శోభారాణి, సంపత్, వేణు గోపాల్, కుమారస్వామి, సోమ లక్ష్మి , సదానందం తదితరులు పాల్గొన్నారు

## మందకృష్ణా ఊసరవెల్లి రాజకీయాలు మానుకో

**ప్రజాపక్షం/స్టేషన్ ఘన్‌పూర్ :** ఎస్సీ వర్గీకరణ అంటూ కాలయాపన చేస్తూ మోడీకి వంత పాడుతున్న మందకృష్ణ మాదిగ ఊసరవెల్లి రాజకీయాలు మానుకోవాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు మేడి పాపయ్య అన్నారు. శుక్రవారం డివిజన్ కేంద్రంలోని కాంగ్రెస్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేఖరుల సమావేశంలో ఎమ్మార్పీఎస్ నేతలతో కలిసి పాపయ్య మాట్లాడుతూ.. దేశంలో ప్రధాన పార్టీలతో ఎస్సీ వర్గీకరణ కొనసాగే క్రమంలో మాదిగలను నట్టేట ముంచి మందకృష్ణ మోడీ సంకన చేరారన్నారు. దేశంలో బీజేపీ పాలనలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు రక్షణ లేకుండా పోతుందని వాపోయారు. ఇటీవల మణిపూర్‌లో జరిగిన హత్యలు, అత్యాచార సంఘటనలు మోడీ, మందకృష్ణకు కనపడటం లేదా అని ప్రశ్నించారు. ప్రధాని మోడీ, మందకృష్ణ విష కౌగిలిని గమనించి కాంగ్రెస్ వరంగల్ ఎంపీ అభ్యర్థి కడియం కావ్యను లక్ష ఓట్ల మెజార్టీతో గెలిపించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బాలస్వామి, నాయకులు నీరటి ప్రభాకర్, అందె రాజు, పారునంది రమేశ్, రవీందర్, ఎడ్ల రవీందర్, కవిత, మేడ స్వామి పాల్గొన్నారు.

## వాస్విక్ ఫౌండేషన్‌కు అరుదైన గుర్తింపు

**ప్రజాపక్షం/బచ్చన్నపేట :** గత కొంతకాలంగా వాస్విక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఓటరు నమోదు కార్యక్రమాలు, ప్రతి ఒక్కరు తప్పకుండా ఓటు వేయాలంటూ ఫ్లెక్సీల ద్వారా, వాలంటీర్లతో ప్లకార్డులను ప్రదర్శిస్తూ, గోడ పత్రికల ద్వారా ప్రజలకు అవగాహన పరస్తున్న కార్యక్రమాలను టీవీ, పేపర్, సోషల్‌మీడియాలో చూసిన తెలంగాణ ఎన్నికల అధికారి (చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్ ) వికాస్ రాజ్ ఐఏఎస్ (ఈసీ) తన ముఖ్య కార్యాలయానికి వాస్విక్ ఫౌండేషన్ నిర్వాహకులను కలిసి వారు చేపడుతున్న కార్యక్రమాలను అడిగి తెలుసుకోవడం జరిగింది. ఇంత వినూత్నంగా రాష్ట్ర వ్యాప్తంగా చేస్తున్న అనేక సేవా కార్యక్రమాలను గూర్చి తెలుసుకుని ఆశ్చర్యపోతూ ఫౌండేషన్ సభ్యులను అభినందించడం జరిగింది. రాబోయే కాలంలో కలిసి పనిచేద్దామని ఆయా అంశాలపై సుదీర్ఘంగా చర్చించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ చైర్మన్ నిడిగొండ నరష్ కుమార్, వైస్ చైర్మన్ నూకల బాస్కర్‌రెడ్డి, జనరల్ సెక్రటరీ మహేష్ తమ్మడి, ట్రెజరీ నార్లపురం భాస్కర్, ఎగ్జిక్యూటివ్ మెంబర్ ఉప్పలాంచి హేమంత్‌కుమార్, సభ్యులు వూట్ల ప్రశాంత్ రెడ్డి, సాయికిరణ్ రెడ్డి, నరేష్ పాల్గొన్నారు.

## కడియం కావ్య గెలుపు కోసం సిపిఐ కార్యకర్తల ప్రచారం

**ప్రజాపక్షం/ధర్మసాగర్ :** వరంగల్ పార్లమెంట్ ఇండియా కూటమి బలపరిచిన కాంగ్రెస్ పార్టి అభ్యర్థి కడియం కావ్య గెలుపు కోసం సిపిఐ కార్యకర్తల ప్రచారం శుక్రవారం హనుమకోండ జిల్లా ధర్మసాగర్ మండలకేంద్రములో నిర్వహించారు ఈసందర్బంగా తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం కేంద్ర కమిటి సభ్యులు మడ్డి రాజారం గౌడ్.సిపిఐ జిల్లా సహయకార్యదర్శి మద్దెల ఎల్లేష్ పాల్గోని ప్రచారం నిర్వహించారు.ఈసందర్బంగా వారు.మాట్లాడుతూ,బిజెపి ప్రభుత్వం పది సంత్సరల కాలంలో కోర్పోరేట్ శక్తులకు అనేక రాయితీలు ఇచ్చి పెదల సంక్షేమాము మరించారని అన్నారు.మతం పేరా అమాయకులను చంపేతున్నారని అన్నారు.అలాంటి ప్రభుత్వని గద్దె దింపాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమములో కోట్టె వెంకటేష్, చిలుక బాబు, బట్టు మల్లయ్య, కోట్టె ప్రభాకర్, అంకుష్, సారయ్య, బిక్షపతి పాల్గోన్నారు.

## ట్రాక్టర్ టైర్ల కింద నలిగి ఒకరు మృతి



**ప్రజాపక్షం/భీమదేవరపల్లి :** హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం గట్లనర్సింగాపూర్ గ్రామంలో ట్రాక్టర్ టైర్ల కింద నలిగి చత్తీస్‌ఘడ్ రాష్ట్రానికి చెందిన మండవి సోముడు (23) అనే వ్యక్తి మృతిచెందాడు. ములుకనూరు పోలీసులు తెలిపిన వివరాల మేరకు చత్తీస్‌ఘడ్ జగదల్పూర్ జిల్లా కోడేనర్ బస్తర్‌కు చెందిన సోముడు హైదరాబాద్‌లోని బోడుప్పల్ చెందిన ఈరబోయిన జనార్థర్ వద్ద బోర్‌వెల్ కూలీగా పనిచేస్తున్నారు. ఈనెల 9న గట్లనర్సింగాపూర్ గ్రామంలో పొన్నరవి వ్యవసాయ భూమిలో బోరు వేసేందుకు వచ్చారు. రాత్రి అక్కడ నిలిపి ఉన్న డోజర్ ట్రాక్టర్ పక్కనే సోముడు పడుకున్నాడు. శుక్రవారం తెల్లవారు జామున పొన్న రవి బోర్ వేస్తుంటే దుమ్ముపడుతుందని, డోజర్ ట్రాక్టర్ పక్కకు తీసారు. ఈ క్రమంలో అక్కడే పడుకుని ఉన్న సోముడు పొట్టభాగంలో ట్రాక్టర్ టైర్లు వెళ్లగా గమనించిన నునావత్ నవీన్ గమనించగా నోటి నుండి రక్తం వచ్చింది. ప్రాణాపాయ స్థితిలో ఉన్న అతన్ని హైదరబాద్‌లో ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చేర్పింగా అదే రోజు ఉదయం మృతిచెందాడు. మృతునికి అన్న మండవి సాయిబో ఇచ్చిన పిర్యాదు మేరకు కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ సాయిబాబు తెలిపారు.

## మండల కేంద్రంలో ఇంటింటి ప్రచారంలో పద్మాదేవేందర్‌రెడ్డి

**ప్రజాపక్షం/నిజాంపేట్ :** నిజాంపేట మండల కేంద్రంలో శుక్రవారం రోజున మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి ఇంటింటి ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమెమాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ మోసపూరిత మాటలతోఅమలుకానీ హామీలను తెచ్చి రాష్ట్రప్రజలను మోసం చేసిందన్నారు. మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఏ ఒక్కరోజు కూడా ప్రచారానికి రాక ప్రజలకు కనబడక అసలు నీలం మధు అంటే ఎవరని ప్రజలు అడుగుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో సుధాకర్ రెడ్డి చలమేటి నాగరాజు సంపత్, బాదే చంద్రం, గేరిగంటి అనూష రామా గౌడ్, పొన్నబోయిన స్వామి తిరుమల గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌ను ఆదరించండి అభివృద్ధి చేసి చూపిస్తాం

## జనగామ, నర్మెట, తరిగొప్పుల ప్రచారంలో కొమ్మూరి ప్రశాంత్‌రెడ్డి



**ప్రజాపక్షం/జనగామ ప్రతినిధి :** కాంగ్రెస్‌ను ఆదరించి గెలిపిస్తే అభివృద్ధి చేసి చూపిస్తామని కాంగ్రెస్ యువ నాయకులు కొమ్మూరి ప్రశాంత్‌రెడ్డి అన్నారు. పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆయన శుక్రవారం జనగామ, నర్మెట, తరిగొప్పుల మండలాల్లోని పలు గ్రామాల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. నర్మెట టైన్, మచ్చుపమాడ్, మనుబోతు తండా, మాన్సింగ్ తండా, ఆగపేట, గండిరామారం, దొంగలచలిమే తండాల్లో జరిగిన కార్యక్రమాల్లో ఆయన మాట్లాడారు. బిఆర్ఎస్ పదేళ్ల కాలంలో చేయలేని పనులు కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సారథ్యంలో వంద రోజుల్లో చేసి చూపించిందన్నారు. ఉచిత బస్సు, 200 యూనిట్ల ఉచిత కరెంట్, ఇండ్లు, 30వేల ఉద్యోగాలు ఇలా అనేక హామీలను నెరవేర్చిందన్నారు. రైతు బంధు పూర్తి స్థాయిలో ఇవ్వడంతో పాటు ఆగస్టు 15వ తేదీ నాటికి రెండు లక్షల రుణమాఫీ జరుగుతుందని, తండాలు, గూడాలు, గ్రామాల్లో ఇండ్లు లేని ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తే పేదింటి కళ నెరవేరుతుందన్నారు. కాంగ్రెస్ అంటేనే అభివృద్ధి..అభివృద్ధి అంటనే కాంగ్రెస్, అందుకే కాంగ్రెస్‌కు ఓటు వేయాలని కోరారు. గత పదేండ్ల కాలంలో బిజెపి ఇచ్చిన ఏ ఒక్క హామీని నెరవేర్చలేదన్నారు. ఏడాదికి రెంటు లక్షల ఉద్యోగాలు ఏమయ్యాయని, ప్రతి వ్యక్తి అకౌంట్‌లో 15లక్షల రూపాయలు జమ చేస్తామన్న మోదీ ఎందుకు ఆ మాట మాట్లాడడం లేదన్నారు. దేశంలో బిజెపి ప్రజలు చీదరించుకుంటున్నారన్నారు. దేశానికి భవిష్యత్తు యువ నాయకులు రాహుల్‌గాంధీ కావాలని ప్రజలు కోరుకుంటున్నారన్నారు. అందుకే భువనగిరి పార్లమెంట్ ఎన్నికల్లో చామల కిరన్‌కుమార్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా అధికార ప్రతినిధి మేడ శ్రీనివాస్, జిల్లా కార్యదర్శి గంగం నరసింహారెడ్డి, నర్మెట మండల కార్యదర్శి రాజబోయిన లక్ష్మి నారాయణ, మండల అధికార ప్రతినిధి బైరగోని శ్రీనివాస్, కిసాన్ సెల్ అధ్యక్షులు చెవుల పరశురాములు, పిఏసిఎస్ డైరెక్టర్ల కూకట్ల చంద్రమౌళి, నాయకులు దేవులపల్లి భాగ్యలక్ష్మి, గద్దల రవి, చెవుల రాజు, గద్దల సుదర్శణం, కుమార్ చెవుల సంపత్, కాటబోయిన ప్రశాంత్, ఎర్రగుళ్ల శేఖర్, పరదిదుల యాదయ్య, బోజ్యానాయక్, ఎలేంద్రర్ బుర్రరాజు, గొల్లపల్లి అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

### బిఆర్ఎస్ నుండి కాంగ్రెస్‌లోకకి పలువురు నాయకుల చేరిక

జనగామ నియోజకవర్గం బచ్చన్నపేట మండలానికి చెందిన బిఆర్ఎస్ ముఖ్యనాయకులు గంగం రమేష్ రెడ్డి, గంగం అమరేందర్‌రెడ్డి, మల్లం భరత్‌కుమార్ గౌడ్, దండుగుల శ్రీనివాస్, దాసారం కరుణాకర్‌తో పాలు పలువురు నాయకులు కాంగ్రెస్ యువ నాయకులు కొమ్మూరి ప్రశాంత్‌రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరు. ఈ సందర్భంగా వారికి కాంగ్రెస్ కండువాలు కప్పి స్వాగతం పలికారు. మండల పార్టీ అధ్యక్షులు నూకల బాల్‌రెడ్డి ఆధ్వర్యంలో వీరంతా కాంగ్రెస్‌లో చేరారు. ఈ కార్యక్రమంలో మల్లం శ్రీనివాస్, గంగం బుచ్చిరెడ్డి, నీల రమేష్, నమ్మ కరుణాకర్, శ్రీశైలం, పాకాల చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికలకు ఏర్పాట్లు పూర్తి

## జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి

**ప్రజాపక్షం/ సంగారెడ్డి ప్రతినిధి :** జహిరాబాద్ పార్లమెంట్ ఎన్నిక పూర్తి స్థాయి ఏర్పాట్లు పూర్తి చేసినట్లు సంగారెడ్డి జిల్లా కలెక్టర్ వల్లూరి క్రాంతి తెలిపారు. సంగారెడ్డిలోని కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికలకు పూర్తి ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. ఎన్నికల విధులు నిర్వహిస్తున్న అధికారులు సిబ్బంది తమ ఓటు హక్కు వినియోగించుకోవడం కోసం 10వ తేది వరకు ఎన్నికల కమీషన్ అవకాశం కల్పించదని, ఓటు వేయని సిబ్బంది ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. జిల్లాలో 144 సెక్షన్ ఉందని దాని ప్రకారం పోలింగ్ కు 48 గంటల ముందు రాజకీయ పార్టీలు తమ ప్రచారం బహిరంగ సభలు నిర్వహించవద్దన్నారు. దానితో పాటు ఎన్నికల సంఘం కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన 1950 టోల్ ఫ్రీ నెంబర్‌కు పిర్యాదు చేయవచ్చన్నారు. ఎండల తీవ్రత వల్ల పోలింగ్ సమయాన్ని గంట పొడిగించడం జరిగిందని ఉదయం 7.00 గంటల నుండి సాయంత్రం 6.00 గంటల వరకు పోలింగ్ కొనసాగుతుందని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా రూ. 2.97 కోట్ల నగదు సీజ్ చేశామని 3 లక్షల లీటర్ల మద్యం 44.5 గ్రాముల బంగారం స్వాదీనం చేసుకున్నట్లు తెలిపారు.

### జిల్లా ఎస్పీ చెన్నూరి రూపేష్..

నియోజకవర్గం కానీ వ్యక్తులు ఎన్నికలు 48 గంటల ముందు నియోజకవర్గాలకు వదిలి వెళ్లాలని, సంగారెడ్డి జిల్లా ఎస్పీ రూపేష్ రాజకీయ పార్టీ నాయకులకు హెచ్చరించారు. ఎన్నికల్లో ఏలాంటి అవకతవకలు జరుగకుండా చూసేందుకు మూడు ప్రత్యేక టీంలను ఏర్పాటు చేశామన్నారు. ప్రతి పోలింగ్ స్టేషన్ సీఆర్పీఎఫ్ బలగాలను నియమించినట్లు తెలిపారు. శాంత భద్రతల పరిరక్షణకు అన్ని చర్యలు తీసుకున్నామని అంతర్ జిల్లాల బార్డర్‌ల వద్ద ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి నిరంతరం పర్యవేక్షిస్తున్నామన్నారు. ఎన్నికలకు ప్రశాంతంగా జరిగేందుకు ప్రజలు సహకరించాలని కోరారు.

నిశబ్దకాలంలో సభలు, సమావేశాలు జరగకుండా ఓటర్లను డబ్బు, మద్యం, బహుమతులతో ప్రలోభపెట్టకుండా అంతర్ రాష్ట్ర జిల్లా సరిహద్దుల్లో ఎఫ్ఎస్టీ బృందాల ద్వారా గట్టి నిఘాకు చర్యలు తీసుకున్నామని ఎన్నికల ముగిసే వరకు 144 సెక్షన్ అమలు చేయనున్నామని తెలిపారు. మద్యం నిల్వల విస్తృత దాడులకు అబ్కారీ శాఖ తగు ఆదేశాలిచ్చామన్నారు.

# పోలింగ్ కేంద్రాల్లో అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలి

## జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా



**ప్రజాపక్షం/జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి :** పోలింగ్ కేంద్రాలలో అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని జిల్లా ఎన్నికల అధికారి జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా అన్నారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని మిని కాన్ఫరెన్స్ హాల్లో పోలింగ్ కేంద్రాల్లో ఏర్పాట్లు, పోలింగ్ సిబ్బందికి భోజన సౌకర్యం తదితర అంశాలపై మండల ప్రత్యేక అధికారులు, తహసీల్దార్లు, ఎంపిడిఓలతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ఈ నెల 13వ తేదీన జరిగే పార్లమెంట్ ఎన్నికలకు కోసం పోలింగ్ కేంద్రాలలో అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని అన్నారు. పోలింగ్ సిబ్బంది ఒక్కరోజు ముందుగానే 12వ తేదీనే పోలింగ్ కేంద్రాలకు చేరుకుంటారు కాబట్టి పోలింగ్ సిబ్బందికి భోజనం, వసతి ఏర్పాట్లుతో పాటు నాణ్యమైన అల్పాహారం, భోజనం అందించాలని తెలిపారు. పోలింగ్ రోజు భోజనం, స్నాక్స్ అందించాలని అన్నారు. 13వ తేదీ ఉదయం 5:30 గంటలకు మాక్ పోలింగ్ ప్రారంభించాలన్నారు. పోలింగ్ రోజు వృద్ధులు, నడవలేని స్థితిలో ఉన్న దివ్యాన్గులకు, గర్భిణిలు, మంచానికే పరిమితమైన వ్యక్తుల కొరకు ఉచిత వాహనాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, మండల ప్రత్యేక అధికారులు, ఆర్డిఓ మంగిలాల్, తహసీల్దార్లు, ఎంపీడీవోలు తదితరులు పాల్గొన్నారు.

# హస్తం గాలికి చెదిరిన గులాబీ గూడు




**ప్రజాపక్షం/చిట్యాల :** ఉమ్మడి చిట్యాల మండలంలోని కారు పార్టీ నుండి కొందరు ప్రజా ప్రతినిధులు నాయకులు కార్యకర్తలు గ్రామాల ప్రజలు కాంగ్రెస్ పార్టీలోకి పెద్ద ఎత్తున పార్టీ ఫిరాయింపులు జరుగుతున్నాయని చెప్పవచ్చు. గత అసెంబ్లీ ఎన్నికలలో భూపాలపల్లి నియోజకవర్గంలోనే కాకుండా తెలంగాణ రాష్ట్రంలో కూడా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడంతో బిఆర్ఎస్ పార్టీ అధికారం కోల్పోవడంతో కారు దిగి కాంగ్రెస్ లోకి వలసలు జోరుగా కొనసాగు తుండడంతో గ్రామాలలో చూస్తున్న ప్రజలు ఉసిల్ల పుట్ట బెదిరిన సందంగా బిఆర్ఎస్ పార్టీ నుండి పదుల సంఖ్య లో కాంగ్రెస్ పార్టీలో చేరుతుండడంతో ఎండలో ఉండి దాహం తీర్చుకునెందుకు చల్లని చెలి(మి)మ ఒకటి కావాలి కద అదే కాంగ్రెస్ లాంటి చల్లని చెట్టు కిందికి పోతుండ్రని, ఏది ఏమైనాప్పటికీ భూపాలపల్లి నియోజకవర్గంలో చిట్యాల ఇతర మండలాలలో కూడా జోరుగనే హస్తం గాలికి వీస్తుందని హస్తం గాలికి చెదిరిన గులాబి అని చెప్పక తప్పడం లేదని అనుకుంటున్నారు.

### అసంతృప్తిలో కాంగ్రెస్ కార్యకర్తలు

ఇతర పార్టీల నుండి అధికార కాంగ్రెస్ పార్టీలో అధిక సంఖ్యలో చేరుతుండడంతో అధికారం లేక మూడు నెలలు కూడా జీర్ణించుకోలేకపోతున్న ఇతర పార్టీల నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరడంతో గతంలో నుండి పార్టీ జెండాలు మోసి, ఎమ్మెల్యే గెలుపులో సైతం ఎండను వర్షాన్ని లెక్కచేయకుండా కష్టపడిన కార్యకర్తలు సైతం పార్టీలో వారికి తగిన స్థానం దక్కదేమో అని, ఎమ్మెల్యేను సైతం గెలుపుకు ముందు ఎద్దేవ్య చేసిన వారిని పార్టీలోకి తీసుకోవడం పట్ల ప్రజల నుండి వ్యతిరేకత గాలులు మెండుగానే వీస్తున్నాయని గ్రామాలలో గుసగుసలాడుతున్నారు. ఈ పరిస్థితులను చూస్తూ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తలలు పట్టుకుంటూ అసహనం వ్యక్తం చేస్తున్నారు.రానున్న కొద్ది రోజుల్లోనే ఇతర పార్టీల నుండి కాంగ్రెస్ పార్టీలో కి భారీగా చేరే అవకాశాలు ఉన్నట్లు సమాచారం..

### ఎవరు అసంతృప్తితో ఉండకూడదు ఎంఎల్ఏ

భూపాలపల్లి ఎంఎల్ఏ గండ్ర సత్యనారాయణ రావు ప్రజాపక్షంతో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు కొత్తగా కాంగ్రెస్ పార్టీలో చేరిన నాయకులు ఎవరు పార్టీలో అసంతృప్తితో ఉండకూడదని గ్రామాలలోని కాంగ్రెస్ పార్టీలో కొత్తగా వచ్చిన వారైనా పాత కాంగ్రెస్ నాయకులైన వర్గ విభేదాలతో లేకుండా అందరూ కలిసికట్టుగా పార్టీ కోసం పనిచేయాలని,పార్టీ కోసం పనిచేసిన ప్రతి కార్యకర్తను పార్టీ గుర్తిస్తుందని ఎమ్మెల్యేగా నేను మీకు అండగా నిలుస్తానని ప్రజలకు గ్రామాలలో మీ వంతుగా మెరుగైన సేవలు అందించాలని రానున్న రోజుల్లో సంక్షేమ పథకాలు ప్రజలందరికీ అందే విధంగా చూడాలని తెలుపుతూ ఎవరు తప్పుడు మార్గంలో నడిచిన ఉపేక్షించేది లేదని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు కాంగ్రెస్ పార్టీ నాయకులకు తెలిపారు.

# సిపిఐ ఆధ్వర్యంలో బైక్ ర్యాలి

**ప్రజాపక్షం/జనగామ టౌన్ :** ఈనెల 13న జరిగే పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా దేశంలో కాంగ్రెస్ కూటమిలో భాగంగా సీపీఐ మద్దతులో భాగంగా భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి చామల కిరణ్‌కుమార్‌రెడ్డి గెలుపుకోరుతూ జిల్లా కేంద్రంలో సీపీఐ ఆధ్వర్యంలో వందలాది బైక్‌లతో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలి అనంతరం జిల్లా సహాయ కార్యదర్శి ఆది సాయన్న మాట్లాడుతూ బీజేపి ఓడించి కేంద్రంలో సీపీఐ బలపర్చిన కాంగ్రెస్ కూటమిని గెలిపించాలన్నారు. బీజేపికి హటావో దేశ్‌కి బచావో అని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ ర్యాలీలో రాష్ట్ర సమితి సభ్యురాలు పాతూరి సుగుణమ్మ, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మంగళంపల్లి జనార్ధన్, పట్టణ కార్యదర్శి సొప్పరి సోమయ్య, కేమిడి మల్లయ్య, మోటె శ్రీశైలం, నగేష్, చాల్లోజు మల్లేశం, ఏఐవైఎఫ్ నాయకుడు గుర్రం మధు, బూమండ్ల ఐలయ్య, బుడిగ వీరస్వామి, యాకయ్య, పుప్పాల ఐలయ్య, ఎం సుదర్శన్, సీహెచ్ శంకర్, తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాద బాధితుడిని పరామర్శించిన మాజీ మంత్రి

**ప్రజాపక్షం/రాయపర్తి :** వరంగల్ జిల్లా రాయపర్తి మండలంలోని కాట్రపల్లి గ్రామంలో బిఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు మండల శ్రీధర్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటుండగా శుక్రవారం మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు బాధితున్ని పరామర్శించారు. ఈ కార్యక్రమం లో జడ్పిటిసి రంగు కుమార్ గౌడ్, బిఆర్ఎస్ జిల్లా నాయకులు బిల్లా సుధీర్ రెడ్డి, రైతు బంధు మండలాధ్యక్షుడు ఆకుల సురేందర్ రావు, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, మండల పార్టీ ఉపాధ్యక్షుడు ఎండి నయీం, మండల కో ఆప్షన్ మెంబర్ అశ్రఫ్ పాల్గొన్నారు.

# బిజెపి, బిఆర్ఎస్‌కు ఓటుతో బుద్ధి చెప్పండి

## ఎంఎల్ఏ గండ్ర సత్యనారాయణ రావు



**ప్రజాపక్షం/జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి :** పదేళ్ల బీజేపీ, బిఆర్ఎస్ ప్రభుత్వాలు చేపట్టిన నిరంకుశ, ప్రజా వ్యతిరేక పాలనకు మీ ఓటుతో బుద్ధి చెప్పండని *భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం భూపాలపల్లి మండలంలోని గొర్లవీడు గ్రామంలోని పెద్దచెరువు వద్ద ఉపాధి హామీ కూలీలతో ఎమ్మెల్యే జీఎస్సార్ మాట్లాడారు. ఈ పదేళ్ల పాలనలో బీజేపీ, బీఆర్ఎస్ ల పాలనలో ప్రజలకు చేసిందేమి లేదని ఆరోపించారు. వరంగల్ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి డాక్టర్ కడియం కావ్యకు ఓటేసి అత్యధిక మెజారిటీతో గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే జీఎస్సార్ వెంట పలువురు కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఉన్నారు.

# భారీగా కాంగ్రెస్ లోకి చేరికలు

**ప్రజాపక్షం/కొల్చారం :** కొల్చారం మండలం వెంకటాపూర్, మాజీ ఉపసర్పంచ్ నాగేష్, గ్రామ ముదిరాజ్ సంఘం అధ్యక్షులు భూమయ్య వెంకటాపూర్ గ్రామానికి చెందిన సుమారు 50 మంది బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు నర్సాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి, నర్సాపూర్ మాజీ ఎమ్మెల్యే మదన్ రెడ్డి, మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఆంజనేయులు గౌడ్, కొల్చారం మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లేశం గౌడ్ సమక్షంలో శుక్రవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజా పాలన నడిచే సందర్భంగా రాహుల్ గాంధీని ప్రధానమంత్రి చేయడమే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీలో చేరమన్నారు. ఈ సందర్భంగా నర్సాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి ఆవుల రాజిరెడ్డి , మాజీ ఎమ్మెల్యే మదన్ రెడ్డి, జిల్లా నాయకులు ఆంజనేయులు గౌడ్, మండల అధ్యక్షులు మల్లేశం గౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు నెరవేర్చ విధంగా ముందుకు వెళ్తామని మాపై నమ్మకంతో కాంగ్రెస్ పార్టీలో చేరిన ప్రతి ఒక్క కార్యకర్తకు, ప్రజలకు సేవ చేస్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ ముత్యం గారి గోవర్ధన్, ప్రధాన కార్యదర్శి గంగసాని మహేశ్వర్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు దేవన్న గారి శేఖర్, వజ్రాల చంద్రశేఖర్ రెడ్డి, అప్పాజీపల్లి మాజీ సర్పంచ్ సునీత వెంకట్ గౌడ్, వెంకటాపూర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దాడి శాకులు, సత్య నారాయణ, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి, బీఆర్ఎస్ నిరంకుశ, ప్రజా వ్యతిరేక పార్టీలకు ఓటుతో బుద్ధి చెప్పండి



**ప్రజాపక్షం/చిట్యాల/టేకుమట్ల/మొగుళ్లపల్లి :** బిజెపి టిఆర్ఎస్ నిరంకుశ ప్రజా వ్యతిరేక పార్టీలకు ప్రజలు ఓటుతో బుద్ధి చెప్పాలని కాంగ్రెస్ పార్టీని ఆదరించాలని భూపాలపల్లి ఎంఎల్ఏ గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. శుక్రవారం ఉదయం నుండి సాయంత్రం వరకు వరంగల్ లోకసభ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి డాక్టర్ కడియం కావ్యతో కలిసి భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు నియోజకవర్గ పరిధిలోని చిట్యాల, □ట్యాల, మొగుళ్లపల్లి మండలాలల్లో విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆయా మండల కేంద్రాలల్లో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గూట్ల తిరుపతి, కోటగిరి సతీష్ గౌడ్, ఆకుతోట కుమారస్వామి ల ఆధ్వర్యంలో బస్టాండ్ కూడళ్ళల్లో రోడ్ కార్నర్ మీటింగ్ లను నిర్వహించారు. ఈ రోడ్ కార్నర్ మీటింగ్ లలో ఎంపీ అభ్యర్థి డాక్టర్ కడియం కావ్య, పలువురు రాష్ట్ర నేతలతో కలిసి భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పాల్గొన్నారు. అనంతరం ఈ కార్నర్ మీటింగ్ లలో *ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ దేవుడి పేరుతో మతాల మధ్య చిచ్చు పెడుతూ, పబ్బం గడిపే బీజేపీకి ఈ ఎన్నికల్లో ప్రజలు బుద్ధి చెప్పాలని కోరారు. ఈ పదేళ్ల బీఆర్ఎస్, బీజేపీ పాలనలో ప్రజలకు చేసిన అభివృద్ధి ఏంటని ప్రశ్నించారు. దొంగ మాటలు, మాయ మాటలతో మీ ముందుకు ఓటు అడగడానికి వస్తున్న పార్టీలకు ఓటుతో బుద్ధి చెప్పాలని సూచించారు. వరంగల్ లో డాక్టర్ కడియం కావ్య కు ఓటేసి అత్యధిక మెజారిటీతో గెలిపించుకోవాలని కోరారు. అనంతరం వరంగల్ లోక్ సభ కాంగ్రెస్ ఎంపీ డాక్టర్ అభ్యర్థి కడియం కావ్య మాట్లాడుతూ తనను గెలిపించి లోక్ సభకు పంపిస్తే వరంగల్ ను అన్నివిధాలా అభివృద్ధి చేస్తానని అన్నారు. అదేవిధంగా, హైదరాబాద్ నుండి వరంగల్ భూపాలపల్లి వరకు ఉన్న జాతీయ రహదారిని ఇండస్ట్రియల్ కారిడార్ గా ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు. 30 ఏళ్ల తరువాత ఒక మహిళకు వరంగల్ లోక్ సభ నుండి పోటీ చేసే అవకాశం లభించిందని, మీ ఇంటి ఆడబిడ్డగా ఆశీర్వదించాలని వేడుకున్నారు. గత పదేళ్లలో గత పాలకులు వరంగల్ కు చేసింది ఏమీ లేదని అన్నారు. ఈ కార్నర్ మీటింగ్ లలో వందల సంఖ్యలో బీఆర్ఎస్ పార్టీకి చెందిన తాజా మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. కాగా, వారందరికి ఎమ్మెల్యే జీఎస్సార్, డాక్టర్ కడియం కావ్య కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు దొమ్మటి సాంబయ్య ఆర్ఎన్ఆర్ ట్రస్ట్ చైర్మన్ కట్టంగూరి రామ్ నరసింహారెడ్డి మండల జిల్లా నాయకులు దొడ్డి కిష్టయ్య మూల శంకర్ గౌడ్ ఏకు రవీందర్ రాయకుమురు దబ్బట అనిల్ వివిధ మండలాలలోని కాంగ్రెస్ శ్రేణులు గ్రామాల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## బైక్ ర్యాలీని జయప్రదం చేయండి

**ప్రజాపక్షం/గార్ల :** మహబుబాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి పోరిక బలరాం నాయక్ గెలుపును కాంక్షిస్తూ స్థానిక ఎంఎల్ఏ కోరం కనకయ్య ఆధ్వర్యంలో చేపట్టిన బారీ బైక్ ర్యాలీని జయప్రదం చేయాలని మండల కాంగ్రెస్ అధ్యక్షుడు దనియాకుల రామారావు ,సిపిఐ రాష్ట్ర కమిటి సభ్యుడు కట్టె బోయిన శ్రీనివాస్ , సిపిఎం మండల కార్యదర్శి కందునూరి శ్రీనివాస్ ,లు పిలుపునిచ్చారు. ఈ సందర్బంగా శుక్రవారం మండల కేంద్రంలోని స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన పత్రికా సమావేశంలో వారు మాట్లాడారు. ఇండియా కూటమిలో సిపిఎం,సిపిఐ బలపరిచవిన కాంగ్రెస్ అభ్యర్ధి పోరిక బలరాం నాయక్ గెలుపును కోరుతూ స్థానిక ఎంఎల్ఏ కోరం కనకయ్య ఆధ్వర్యంలో చేపట్టిన బారీ బైక్ ర్యాలీ నేటి ఉదయం 8 గంటలకు మండల పరిదిలోని సత్యనారాయణ పురం అడ్డరోడ్డు నుండి గార్ల నెహ్రు సెంటర్ వరకు ఉంటుందని, ఈ ర్యాలీలో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు భరత్‌చంద్రా రెడ్డి, ఇల్లందు నియోజకవర్గ కోఆర్డినేటర్ వెన్నం శ్రీకాంత్ రెడ్డి, పగడాల మంజుల , సిపిఐ,సిపిఎం, జిల్లా కార్యదర్శులు అభ్యర్ధి బలరాం నాయక్ పాల్గొననున్నట్లు తెలిపారు. బైక్ ర్యాలీలో మండల ప్రజా ప్రతినిదులు మండల సీనియర్ నాయకులు కాంగ్రెస్ పార్టీ యువ కెరటాలు కార్యకర్తలు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గోని విజయవంతం చేయాలని కోరారు.

## బలరాం నాయక్‌ను భారీ మెజారిటతో గెలింపించాలి

**ప్రజాపక్షం/గార్ల :** పది ఏళ్ల బిజేపి పాలనలో తెలంగాణ రాష్ట్రం వివక్షకు గురైందని మతతత్వాన్ని రెచ్చగొడుతున్న బీజేపిని చిత్తుగా ఓడించి సిపిఐ బలపరచిన లౌకికవాద ఇండియా కూటమి అభ్యర్థి పోరిక బలరాం నాయక్ ను భారీ మెజారిటీతో గెలిపించాలని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యుడు వైస్ ఎంపిపి కట్టె బోయిన శ్రీనివాస్ పిలుపు నిచ్చారు. స్దానిక సిపిఐ కార్యలయం నల్లమల గిరిప్రసాధ్ భవణంలో శుక్రవారం సిపిఐ మండల కార్యదర్శి జంపాల ఎంకన్న అధ్యక్షతన జిరిగిన మండల కార్యవర్గ సమావేశంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యుడు కట్టె బోయిన శ్రీనివాస్ పాల్గోని ప్రసంగించారు. తెలంగాణ ఏర్పాటే తప్పని మాట్లాడిన మోడిని గద్దె దించాలని. విభజన హామీలను మరచి తెలంగాణ అభివృద్దిని నీరుగార్చిన బిజేపి కి తెలంగాణలో ఓటు అడిగే నైతిక హక్కు లేదని ద్వజమెత్తారు. బయ్యారం హుక్కు పరిశ్రమ ఏర్పాటులో బిఆర్ఎస్, బిజేపి , ప్రభుత్వాలు ఒకరిపై ఒకరు సాకులు చూపుతూ కాలం వెళ్లదీశారని ఈ రెండు పార్టీలకు మానుకోట పార్లమెంట్ పరిది ప్రజలు తమ అమూల్యమైన ఓటుతో బుద్ధి చెప్పాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల సహయ కార్యదర్శి పాల్గోన్నారు.

## హామీలు అమలు చేయని కాంగ్రెస్‌కు సమాదానం చెప్పాలి



**ప్రజాపక్షం/ఖిలా వరంగల్ :** గత అసెంబ్లీ ఎన్నికలలో ఇచ్చిన హామీలను అమలు చేయని కాంగ్రెస్ పార్టీకి ఓటు ద్వారా బుద్ధి చెప్పి బిఆర్ఎస్ పార్టీని భారీ మెజార్టీతో గెలిపించాలని మాజీ ఎంఎల్ఏ నన్నపనేని నరేందర్ అన్నారు. వరంగల్ తూర్పులో మాజీ ఎంఎల్ఏ బిఆర్ఎస్ తూర్పు ఇన్‌చార్జి నన్నపునేని నరేందర్ ఆధ్వర్యంలో 35, 36, 37, 38 డివిజన్‌లకు సంబంధించిన బిఆర్ఎస్ కార్నర్ మీటింగ్ ఖిలా వరంగల్ అమరవీరుల స్థూపం జంక్షన్‌లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా తూర్పు ఎంపి ఎన్నికల ఇన్‌చార్జి ఎంఎల్‌సి పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి, ఎంఎల్‌సి బస్వరాజు సారయ్యలు హాజరయ్యారు. ఈ విధంగా మాజీ ఎంఎల్ఏ నరేందర్ మాట్లాడుతూ వరంగల్ ఎంపి ఎన్నిక తెలంగాణ కోసం కొట్లాడిన ఉద్యమకారుడికి, ద్రోహులకు మధ్య జరుగుతున్న ఎన్నిక ఇది అని, రానున్న రోజులు అన్ని బిఆర్ఎస్ పార్టీవే అంతేకాకుండా ఈ కష్ట సమయంలో పార్టీ కోసం కష్టపడుతున్న ప్రతి కార్యకర్తను కాపాడుకునే బాధ్యత బిఆర్ఎస్ పార్టీదే అంతేకాకుండా ఈ ఎన్నికలలో కాంగ్రెస్ కొత్తగా మోసం చేయాలని జనంలోకి వస్తున్నారు. ఇచ్చిన హామీలు అమలు చేయకుండా జనాలను మరల మోసం చేయాలని చూస్తే జనం తిరుగుబడి బుద్ధి చెప్పే రోజు మే 13న ఆసన్నం అయ్యిందన్నా. బిఆర్ఎస్ పార్టీ ఒక పేదింటి బిడ్డకు టికెట్ ఇచ్చి నిలబెట్టింది. కావున ప్రజలు అందరూ సుధీర్‌కుమార్‌కు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మెట్టు శ్రీనివాస్, డిప్యూటీ మేయర్ రిజ్వానా శమిమ్ మసూద్, స్థానిక 37వ డివిజన్ కార్పొరేటర్ బోగి సువర్ణ సురేష్, హరి రమాదేవి, అచ్చ విద్యాసాగర్, డివిజన్ ఇన్‌చార్జిలు, డివిజన్ అధ్యక్షుడు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు, బిఆర్ఎస్ కుటుంబ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## కీర్తి బాయి మృతి పార్టీకి తీరని లోటు



రాష్ట్ర ఐటి పరిశ్రల శాఖ మంత్రి శ్రీధర్ బాబు

**ప్రజాపక్షం/మహాదేవపూర్ :** కీర్తి బాయి మృతి కాంగ్రెస్ పార్టీకి తీరని లోటని రాష్ట్ర ఐటి పరిశ్రమలు,శాసన సభా వ్యవహారాల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు.శుక్రవారం మండల కేంద్రంలోని సామాజిక ఆరోగ్య కేంద్రంలో కీర్తి బాయి పార్థీవ దేహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు.వారి కుంటుంబానికి ప్రగాఢ సానుభాతి తెలిపారు.అనంతరం మీడియాతో మాట్లాడుతూ కీర్తి బాయి రోడ్డు ప్రమాదంలో మృతి చెందడం దురదృష్టకరం అన్నారు.ఆమె మరణం పట్ల ప్రగాఢ సానుభూతి తెలియజేస్తు ఆమె ఆత్మకు శాంతి చేసూర్చాలని భగవంతున్ని ప్రార్థిస్తున్నామని అన్నారు.నిస్వార్థంగా పార్టీకి పని చేసిన నాయకురాలని ఆమె కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకుంటామని అన్నారు.అనంతరం మండలంలోని ఎడపల్లి గ్రామానికి చెందిన కుమ్మరి సమ్మయ్య ఇటీవల రోడ్డు ప్రమాదంతో మృతి చెందగా ఆయన కుటుమబాన్ని పరామర్శించి ఆయన కుటుంబాన్ని కాంగ్రెస్ పార్టీ ఆదుకుంటుందని అన్నారు.ఈ కార్యక్రమంలోబ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కోట రాజబాపు,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు అక్బర్ ఖాన్,ఎంపిపి రాణి బాయి రామారావు,జడ్పిటీసి గుడాల అరుణశ్రీనివాస్,ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మెన్ చల్ల తిరుపతి రెడ్డి,యువజన అధ్యక్షుడు కట్కం అశోక్,మహిళా అధ్యక్షురాలు సత్యమ్మ,ఎంపిటీసి ఆకుతోట సుదాకర్,రేవెల్లి మమత నాగరాజు,ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు లేతకరి రాజబాపు,మైనారిటీ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అస్రార్ ఖురేషి, నాయకులు కామిడి శ్రీనివాస్ రెడ్డి, మెంగాని అశోక్, కోట సమ్మయ్య, పోచమల్లు, మోతె సాంబయ్య, కుమ్మరి రాజమౌళి పాల్గొన్నారు.

## ఏజెన్సీలో పోలీసుల ముమ్మర తనిఖీలు



**ప్రజాపక్షం/వాజేడు :** ఏజెన్సీలో మావోయిస్టులు కరపత్రాలు వెలవడడంతో పోలీసులు అప్రమత్తమయ్యారు. ములుగు జిల్లా వాజేడు మండలం చెరుకూరు గ్రామం వద్ద 163వ జాతీయ రహదారిపై శుక్రవారం వాజేడు ఎస్ఐ సిహెచ్ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో సివిల్స్, సిఆర్‌పిఎఫ్ పోలీసులు ముమ్మరంగా వాహన తనిఖీలు చేపట్టారు. ఛత్తీస్‌గఢ్, భద్రాచలం, ఏటూరునాగారం, వైపు వెళ్లు ప్రతి వాహనదారుల బ్యాగులు సైతం క్షుణ్ణంగా పరిశీలించి అనుమానిత వ్యక్తుల వివరాలు సేకరించి వది లేస్తున్నారు. ప్రయాణికుల వివరాలు అడిగి తెలుసుకోవడంతో పాటు కొత్త వ్యక్తులు, అపరిచితులు అనుమానితులు తారస పడితే సమాచారం ఇవ్వాలని వాహనదారులు తెలిపారు.

## కాంగ్రెస్ తోనే అన్ని వర్గాల అభివృద్ధి

### ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు



**ప్రజాపక్షం/గణపురం :** కాంగ్రెస్ తోనే అన్ని వర్గాల అభివృద్ధి జరుగుతుందని భూపాలపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ఆరు గారెంటీలో ఐదు పథకాలు అమలు అవుతున్నాయి అన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కడియం కావ్యను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని వారు కోరారు. కాంగ్రెస్ లో భారీగా గణపురం మరియు గాంధీనగర్ గ్రామాల నుండి పలువురు బిజెపి, బిఆర్ఎస్ పార్టీ ఘనపురం ఎంపిటిసి మోట పోతుల శివశంకర్ గౌడ్ గాంధీనగర్ గ్రామ మాజీ సర్పంచ్ వీరితోపాటు దాదాపు 500 మంది భూపాలపల్లి శాసనసభ్యులు సత్యనారాయణ రావు అధ్యక్షతన వరంగల్ పార్లమెంట్ అభ్యర్థి కడియం కావ్య ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఎంపి అభ్యర్థి మరపెల్లి సుధీర్ కుమార్‌ను అధిక మెజారిటీతో గెలిపించాలి



**ప్రజాపక్షం/గణపురం :** భూపాలపల్లి నియోజకవర్గ మాజీ శాసన సభ సభ్యులు గండ్ర వెంకట రమణారెడ్డి,వరంగల్ జడ్పీచెర్ పెర్సన్,బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు గండ్ర జ్యోతి గార్ల ఆదేశాల మేరకు జయశంకర్ భూపాలపల్లి జిల్లా గణపురం మండలంలోని చెల్పూర్ గ్రామపంచాయతీ పరిధిలోని ఇంటింటి ప్రచారం చేస్తున్న బిఆర్ఎస్ పార్టీ నాయకులు పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా చెల్పూర్ గ్రామపంచాయతీ మూడో వార్డు ఎస్సీ మాల కాలనీలో కార్యకర్తలతో ఇంటిటి ప్రచారం నిర్వహించి బీఆర్ఎస్ పార్టీ వరంగల్ ఎంపీ అభ్యర్థి మరపెల్లి సుధీర్ కుమార్ 4 నెంబర్ కారు గుర్తుపై ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించే బాధ్యత మన అందరి మీద ఉందని చెల్పూర్ బీ ఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు అల్లూరి చిన్న శ్రీనివాస్ కొనియాడారు. ఈ కార్యక్రమంలో చెల్పూర్ రెండవ ఎంపీటీసీ చెన్నూరి రమాదేవి మధూకర్,మాజీ సర్పంచ్ నడిపెల్లి మధుసూదన్ రావు, మాజీ ఎంపీటీసీ దాసరి రవీందర్,మాజీ ఉప సర్పంచ్ ఎండి రజియా మండల యూత్ అధ్యక్షులు మోత్కూరి పవన్ పార్టీ ప్రధాన కార్యదర్శి దొగ్గేల సుధాకర్,మహిళ గ్రామ అధ్యక్షురాలు పోనగంటి ప్రమీల, మాజీ వార్డు సభ్యులు ఎండి అంజద్ పాషా,పొనగంటి సదయ్య పార్టీ సీనియర్ నాయకులు పిన్నింటి శ్రీనివాస్ రావు,చీటీ శంకర్ దోడ్డే బాబు, బామండ్లపెల్లి కుమార్, తెలంగాణ టవర్ స్టార్ ఈర్ల రాజు,గండ్ర వీరాభిమాని చీటీ కృష్ణ, సతీష్, వెంకటరమణ పాల్గొన్నారు.

## మల్లూరు గుట్ట జాతర కరపత్రం ఆవిష్కరణ



**ప్రజాపక్షం/మంగపేట :** తెలంగాణ లో మరో యాదాద్రి గా పిలవబడుతున్న ప్రసిద్ధి పుణ్య క్షేత్రమైన శ్రీ హేమచల లక్ష్మి నరసింహ స్వామి బ్రహ్మోత్సవాలు ఈనెల 19 నుండి 28 వరకు అంగరంగ వైభవంగా జరుగనున్నాయి. 19న ఆదివారం అంకురార్పణ 20 సోమవారం గరుడాదివాసం 21మంగళవారం ద్వజారోహనం 22 బుధవారం ఎదుర్కోలు 23 గురువారం కళ్యాణం 24 శుక్రవారం రాథోత్సవం 25 శనివారం ఉంజలసేవ 26 ఆదివారం సదస్యం 27 సోమవారం చక్రస్నానం 28 మంగళవారం వసంతోత్సవం జాతర ముగింపు కార్యక్రమాలు జరుగును ఈసందర్బంగా శ్రీ లక్ష్మి నరసింహస్వామి జాతర కరపత్రాలు శుక్రవారం రోజు ఆలయ ఈఓ మహేష్ దేవస్థానం అర్చకులు రాజశేఖర్ శర్మ, రాఘవ చార్యులు, ఈశ్వర్, చంద్ శర్మ, పవన్ కుమార్ చార్యులు ఆవిష్కరించారు. శు క్రవారం 10 న జరగవలసిన జాతర షాపు వేలం పాటలు కొన్ని అనివార్యకారణాల వల్ల మే 15 వాయిదా వేయడం జరిగిందని ఆలయ ఈఓ మహేష్ తెలిపారు.